




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States








సంపుటి : 24 | సంచిక : 92 | ది.7-6-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# 8 జిల్లాలతో 'విశాఖ ఎకనమిక్ రీజియన్'

## నీతి ఆయోగ్‌తో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల ఎకానమీ
- మూలపేట - కాకినాడ మధ్య బీచ్ రహదారి అభివృద్ధి
- మరో ముంబైలా విశాఖను తీర్చిదిద్దేలా ప్రణాళికల అమలు
- 20 లక్షల మందికి 'వర్క్ ఫ్రమ్ హోమ్' కార్యాచరణ
- వివిధ ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాలు గుర్తించాలని ఆదేశం





**అమరావతి,జూన్ 6 (వార్తాప్రభ) :** 'విశాఖ ఎకనమిక్ రీజియన్'ను ఆంధ్రప్రదేశ్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దాలని... 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల సంపద సృష్టి ఈ రీజియన్ నుంచి జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. వచ్చే ఏడేళ్లలో విశాఖను మరో ముంబై నగరంలా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ పరిధిలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, ఏఎస్ఆర్, మన్యం.. మొత్తం 8 జిల్లాల పరిధిలో ఎకనమిక్ యాక్టివిటీ పెరిగేలా ప్రాజెక్టులు నెలకొల్పాలన్నారు. 8 జిల్లాల్లో వివిధ ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాలు గుర్తించాలని అధికారులను ఆదేశించారు. 36 వేల చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం, 15.5 మిలియన్ జనాభా కలిగివున్న విశాఖ రీజియన్‌లో ప్రస్తుతం 49 బిలియన్ డాలర్ల జీడీడీపీ నమోదవుతోందని... 2032 నాటికి 20 నుంచి 24 లక్షల మేర ఉద్యోగాలు పెరిగేందుకు అవకాశం ఉండటంతో ఈ ప్రాంతం రాష్ట్ర పురోగతిలో కీలకం కానుందన్నారు.

**7 గ్రోత్ డ్రైవర్లు గుర్తింపు :** శుక్రవారం సచివాలయంలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో 'విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్'గా అభివృద్ధి చేసే అంశంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. 6 పోర్టులు, 7 మాన్యుఫాక్చరింగ్ నోడ్లు, 17 మేజర్ వ్యవసాయ క్షేత్రాలు, 6 సర్వీస్ హబ్స్, 12 పర్యాటక హబ్స్‌తో విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. దీనిపై నీతి ఆయోగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పోర్టు, ఐటీ, వ్యవసాయం, పర్యాటకం, హెల్త్ కేర్, పట్టణీకరణ, మౌలికవసతుల కల్పన... ఇలా 7 గ్రోత్ డ్రైవర్లుగా రూపొందించిన ప్రణాళికలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం అత్యంత ప్రాధాన్యమైన 41 ప్రాజెక్టులను చేపట్టాల్సి ఉందన్నారు.

**సాకారమైతే ఫలితాలు ఇలా :** విశాఖ ఎకనమిక్ రీజియన్ ప్రణాళికలు అమలు చేయగలిగితే వచ్చే 7 ఏళ్లలో 7.5 లక్షల గృహాలు, 10,000 హోటల్ రూములు, 20 వరకు ఇన్నోవేషన్ సెంటర్లు, 10 కాలేజీలు, 7,000 ఆస్పత్రి బెడ్స్, 20,000 హెక్టార్ల పరిధిలో పరిశ్రమలు, 80 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయ సముదాయం, 60 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో గోదాములు అదనంగా సమకూరతాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**సముద్ర తీరం - సంపద నిలయం :** 'మూలపేట-విశాఖపట్నం, విశాఖపట్నం-కాకినాడ మధ్య బీచ్ రహదారులు నిర్మిస్తాం. వీటిని జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. సముద్ర తీరం సంపద నిలయం దానిని మరింత వినియోగించుకునేలా చూడాలి. పర్యాటకాన్ని పరిశ్రమగా గుర్తించాం, నూతన పాలసీ పెట్టుబడిదారులకు ఎంతో అనుకూలం. భవిష్యత్ అవసరాల దృష్ట్యా యువతకు నిరంతరాయంగా నైపుణ్య శిక్షణ అందిస్తాం. వర్క్ ఫ్రమ్ హోమ్ - నాలెడ్జ్ ఎకానమి అవుట్ సోర్సింగ్ విధానాలు అవలంభిస్తున్నాం. వర్క్ ఫ్రమ్ హోమ్ కింద 20 లక్షల మందికి అవకాశం కల్పించాలని ప్రయత్నిస్తున్నాం.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**సమీక్షలో చర్చించిన మరికొన్ని అంశాలు :** దేశంలోని టాప్ 3 స్టీల్ పరిశ్రమలతో స్టీల్ హబ్‌గా తీర్చిదిద్దడం... అలాగే పెట్రో కెమికల్స్, గ్యాస్ గ్రిడ్, పోర్టుల అభివృద్ధి, పెట్రోకెమికల్స్-మెడికల్ టెక్, షిప్ బిల్డింగ్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, క్లీన్ టెక్, లేబర్ ఇంటెన్సివ్ మాన్యుఫాక్చరింగ్‌పై దృష్టి పెట్టాలని నిర్ణయం. వచ్చే 7 ఏళ్లలో ఐటీ రంగంలో కనీసం 4 నుంచి 5 లక్షల ఉద్యోగాల కల్పన జరిగేలా లక్ష్యం. డేటా సెంటర్లు, స్టార్టప్‌లు-ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం. ప్రస్తుతం కొనసాగుతున్న 4 రైల్వే ప్రాజెక్టులతో పాటు అదనంగా 2032 కల్లా మరో 7 కొత్త రైల్వే ప్రాజెక్టులు పూర్తిచేయడం. మాన్యుఫాక్చరింగ్ నోడ్స్, పోర్టులకు అనుకూలించేలా కొత్తగా 9 రోడ్డు ప్రాజెక్టులు చేపట్టడం. 2028-30 కల్లా 77 కి.మీ. మేర నిర్మించే వైజాగ్ మెట్రో ప్రాజెక్టుపై చర్చించారు.

**ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శం :** '1998లో విద్యుత్ సంస్కరణలు దేశంలోనే తొలిసారిగా తీసుకువచ్చాం. 2014లో రెన్యువబుల్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇచ్చాం. ఇప్పుడు అదే అత్యంత చవకైన విద్యుత్ ఉత్పత్తికి అవకాశం కల్పించింది. టెక్నాలజీ పరిధి పెరిగింది.

# టీటీడీ తరహాలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఆధ్వర్యంలో మెడికల్ యూనివర్సిటీ, విద్యాసంస్థలు..

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన





**భువనగిరి, జూన్ 6 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టుగానే యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీని, విద్యా సంస్థలను యూనివర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో టీటీడీ ఏ విధంగా సేవలు అందిస్తుందో అదే తరహాలో తెలంగాణలో యాదగిరిగుట్ట రాణించాలన్న ఉద్దేశంతో యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి బోర్డు ద్వారా విశిష్ట సేవలు అందించేలా తీర్చిదిద్దుతామని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గంలోని తిరుమలాపురంలో 'ప్రజాపాలన - ప్రగతిబాట' కార్యక్రమంలో భాగంగా గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణంతో పాటు మొత్తంగా 1,051.45 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బోర్డు ఆధ్వర్యంలో విద్యా సంస్థలను యూనివర్సిటీ స్థాయికి అభివృద్ధి చేయడమే కాకుండా దాన్ని దేశంలోనే ఒక గొప్ప యూనివర్సిటీగా గుర్తింపు తెస్తామన్నారు. టీటీడీ నిర్వహిస్తున్న తరహాలో గోశాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సేవలను వైటీడీఏ ఆధ్వర్యంలో విశిష్ట సేవలను అందించే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. యాదగిరిగుట్టపై భక్తులు నిద్రించాలన్న సంప్రదాయాన్ని పునరుద్ధరించడమే కాకుండా తరతరాలుగా పిలుచుకున్న యాదగిరిగుట్ట పేరును తిరిగి పెట్టుకున్నామన్నారు. 60 కేజీల బంగారంతో స్వామి వారి విమాన స్వర్ణ గోపురం నిర్మాణం పూర్తి చేసుకున్నామని, ఆలేరు ప్రజల చిరకాల వాంఛ గంధమల్ల ప్రాజెక్టును గత ప్రభుత్వంలో పూర్తి చేయలేదన్నారు. గత పదేండ్లలో నల్గొండలో ఏ ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు. ఆలేరుకు తాగునీరు సాగునీరు ఇవ్వలేదనీ, గత పదేండ్లు గంధమల్ల ప్రాజెక్టును పడావు పెడితే, ఇప్పుడు గ్రామాలు ముంపునకు గురికాకుండా దాన్ని చేపడుతున్నాం. గంధమల్లకు ఎక్కడి నుంచి నీరివ్వాలో తెలుసు అన్నారు. గోదావరి జలాలతో మూసీ నదిని ప్రక్షాళన చేస్తామంటే కొందరు అడ్డంపడుతున్నారనీ, ఆరు నూరైనా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని గతంలో చెప్పడం జరిగింది. చేసి తీరుతాం. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నిన్న కేబినేట్ సమావేశంలో చర్చించాం. సమస్యలను ఒక కొలిక్కి తెచ్చాం. ఆ విషయంలో ఉద్యోగులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని, గత పదేండ్లలో ఏనాడైనా మొదటి తారీఖున జీతాలు పడ్డాయా, ఆనాడు జీతాలు చెల్లించలేనివారు ఈ రోజు మాట్లాడుతున్నారు" అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహా , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , తుమ్మల నాగేశ్వర రావు , ధనసరి అనసూయ సీతక్క , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు స్థానిక లోక్‌సభ సభ్యులు, ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఆలేరు నియోజకవర్గం మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద 54.70 కోట్ల రూపాయల చెక్కును ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులకు అందించారు. పలువురు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు.

**ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన పనుల వివరాలు:** రూ. 574.56 కోట్లతో గంధమల్ల రిజర్వాయర్, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, రూ.183 కోట్లతో మెడికల్ కాలేజీ భవనం, రూ.25.50 కోట్లతో యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని మంచినీరు, డ్రైనేజీ, సీసీ, బీటీ రోడ్లు, రూ.7.50 కోట్లతో కొలనుపాక గ్రామంలో హైలెవెల్ బ్రిడ్జి, రూ. 22.75 కోట్లతో దాతర్పల్లి గ్రామంలో 20 వేల మెట్రిక్ సామర్థ్యం గల గోడౌన్లు రూ. 21.14 కోట్లతో ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్ బీటీ రోడ్లు రూ.2.75 కోట్లతో ఆలేరు మార్కెట్ కమిటీలో 2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్లు

# సింగరేణి కూడా విదేశాల్లో బ్లాకులు కొనాలి : కిషన్ రెడ్డి..



**హైదరాబాద్,జూన్ 6 (వార్తాప్రభ) :** కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి నేడు ఢిల్లీలో నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ ఔట్రీచ్ ఫోరమ్ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన క్రిటికల్ మినరల్స్ ప్రాసెసింగ్ సెమినార్లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. క్లీన్ ఎనర్జీ, సెమీకండక్టర్స్, రక్షణ, డిజిటల్ టెక్నాలజీ రంగాలకు క్రిటికల్ మినరల్స్ (లిథియం, కోబాల్ట్, నికెల్ వంటివి) ఎంతో ముఖ్యమని, వీటి సరఫరా గొలుసును బలోపేతం చేయడానికి ఈ ఫోరమ్ ఒక వేదికగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ ఫోరమ్ ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యా సంస్థలు, పరిశోధన సంస్థల మధ్య సమన్వయ సహకారాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో గనుల రంగంలో అనేక సంస్కరణలు తెచ్చిందని, పారదర్శకంగా మినరల్ బ్లాకుల వేలం ప్రక్రియను అమలు చేస్తోందని తెలిపారు. ఇప్పటివరకు 34 క్రిటికల్ మినరల్ బ్లాకుల వేలం పూర్తయిందని, ఇందులో లిథియం, గ్రాఫైట్ వంటి ముఖ్యమైన ఖనిజాల బ్లాకులు ఉన్నాయని వెల్లడించారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గత మూడేళ్లలో 445 ప్రాజెక్టులను చేపట్టిందని, 185 ప్రాజెక్టులకు నిధులు కేటాయించామని ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టులు ఖనిజ సంపదను గుర్తించడం, అన్వేషణను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. విదేశీ సహకారంపై కిషన్ రెడ్డి మాట్లాడుతూ భారత్ ఆస్ట్రేలియా, అర్జెంటీనా, చిలీలతో క్రిటికల్ మినరల్స్ సరఫరా, అన్వేషణ, ప్రాసెసింగ్కు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకుందని వెల్లడించారు. ఈ ఒప్పందాలు భారతదేశ ఇంధన భద్రత, సాంకేతిక అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, మన దేశంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ విదేశాల్లో క్రిటికల్ మినరల్ బ్లాకులను సొంతం చేసుకోవాలని, దీని ద్వారా దేశ ఖనిజ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సింగరేణి సంస్థ ఇప్పటికే బొగ్గు ఉత్పత్తిలో దేశంలో అగ్రగామిగా ఉందని, ఇప్పుడు విదేశీ ఖనిజ బ్లాకులలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మరింత వృద్ధి సాధించాలని పేర్కొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఒక్కరిదేనా...?

- ఒక్కయునియన్ దే ఏలా ఔతుంది..?
- జర్నలిస్టులు నష్టపోకుండా కూర్చోని మాట్లాడుకోండి..
- మాది జర్నలిస్టుల ఫ్రెండ్లీ ప్రభుత్వం
- పాలకొల్లు ప్రెస్ క్లబ్ కు శంకుస్థాపన చేసి వచ్చా..
- పాలకొల్లు ప్రెస్ క్లబ్ నిర్మాణానికి 25 లక్షల హామీ ఇచ్చా..
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** ప్రెస్ క్లబ్ అందరిదేనని ఒక్క యునియన్ కు ఏలా చెందుతుంది.? జర్నలిస్టులు నష్టపోకుండా మీరందరు కలసి మాట్లాడుకోవాలని జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి నాయకులు జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు ని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతూ ప్రెస్ క్లబ్ ఒక్క యునియన్ చేతిలో ఉందా.. ?అని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మాకు మరో సమాచారం ఉందే..? జర్నలిస్టులు నష్టపోకుండా అందరు కలసి కూర్చోని మాట్లాడుకోవాలని ఆయన అన్నారు. పాలకోల్లులో ఈరోజే ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి వచ్చానని అన్నారు. పాలకోల్లు ప్రెస్ క్లబ్ కు 25 లక్షల హామీ చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉంటే మరిన్ని ప్రయేజనాలు చేకూరే అవకాశం ఉందన్నారు. ప్రెస్ క్లబ్ విషయంలో అందరు కలసి సమస్య పరిష్కారం చేసుకోవాలని, కనీస ఆదాయం లేని జర్నలిస్టులు నష్టపోకూడదన్నారు. ఈకార్యక్రమంలో ఎ.పి.ఎం.పి.ఎ. రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ కె నమ్మయ్య,జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘ అధ్యక్షులు ఎ.వి.వి.శ్రీనివాసరావు,డి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాపనకు 10 కోట్ల స్థలం దాత వితరణ





**కంకిపాడు,జూన్ 6 (వార్తాప్రభ) :** విద్య అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందినీయమని జిల్లా పరిషత్ సీఈవో కె. కన్నమనాయుడు అన్నారు. ఉప్పులూరు గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధి కోసం గ్రామానికి చెందిన దాత అన్నే పద్మనాభరావు, ఉషారాణి దంపతులు సుమారు 10 కోట్లు విలువ చేసే0.50 సెంట్లు స్థలాన్ని వారి తల్లిదండ్రులైన అన్నే రామలింగయ్య, రాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ పాఠశాల స్థాపనకు పత్రాలను సీఈవో కన్నమనాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా కన్నమనాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పేద, బడుగు, బలహీన వర్గాల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు, పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలని దృక్పథంతో దాతలు అందిస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నే ధనయ్య, సర్పంచ్ లాం సోనియా, ఎంపీపీ నెర్సు రాజ్యలక్ష్మి, జడ్పిటిసి బాకీ బాబు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు మద్దాలి రామచంద్ర రావు, కొనతం సుబ్రహ్మణ్యం, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ పంట తుఫాను బారిన పడకుండా ముందుగానే సాగుకు నీరు

- ఈ ఏడాది చివరి కల్లా పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలి
- పోలవరం ప్రాజక్టు నిర్మాణ పనులపై సంతృప్తిని వ్యక్తం చేసిన సి.ఎం.
- పోలవరం-బనకచర్ల డిపిఆర్ ను సకాలంలో రూపొందించి, భూసేకరణకు అధికారులు సిద్ధం కావాలి
- జలవనరుల శాఖ అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు



**అమరావతి, జూన్ 6 (వార్తాప్రభ) :** ఖరిఫ్ పంట తుఫాను బారిన పడకుండా ముందుగానే సాగు నీటిని అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు జలవనరుల శాఖ అధికారులను ఆదేశించినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ జలనరుల శాఖ ప్రాజక్టుల ప్రగతిని రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్షించి పలు ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేసిన సూచనలు, సలహాల మేరకు జలవనరులను సమర్ధవంతంగా నిర్వహించడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భారీ, మధ్యస్థ మరియు చిన్నతరహా ప్రాజక్టులలో నేటికీ దాదాపు 516 టి.ఎం.సి.ల జలాలు నిల్వఉన్నాయని, ఇదే సమయంలో గత ప్రభుత్వ హయాంలో కేవలం 200 టి.ఎం.సి. నీరు మాత్రమే నిల్వఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు కృష్ణా, గోదావరి డెల్టాలో పంటల సాగు వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. తుఫాన్లు కంటే ముందుగానే పంటలు చేతికొచ్చేలా పంటల సాగు కాలంలో మార్పులు తీసుకురావాలని సూచనలు చేశారన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ ను సకాలంలో రూపొందించాలని, అటవీ-పర్యావరణ అనుమతులను కూడా సకాలంలో పొందాలని మరియు భూసేకరణకు అధికారలు సిద్దంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. రాయలసీమ జీవనాడి అయిన హంద్రీ-నీవా మెయిన్ కెనాల్ విస్తరణ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని, చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగు అందే విధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. వెలిగొండ స్టేజ్ 1 పనులు 2026 జూన్ కల్లా పూర్తి చేయాలని, కేంద్ర ఆర్థిక సాయం కోసం సాస్కిలో పెట్టండాలన అధికారులకు ఆయన సూచించారు. ఈ ఏడాది జూలై నాటి కల్లా పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనులను పూర్తి చేసి ఉతరాంధ్రాగు గోదావరి జలాలను అందజేయాలని సి.ఎం.ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా పోలవరం ప్రాజెక్టు సివిల్ నిర్మాణం పనులు ఇప్పటివరకు 81.70 శాతం పూర్తయ్యాయని, గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 3.84 శాతం పనులు మాత్రమే చేయగా, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలో 6 శాతం పనులను పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. డయాఫ్రమ్ వాల్ 26 శాతం, బట్రెస్ డ్యామ్ 91 శాతం, ఇసుక గట్టి పరిచే వైబ్రో కంప్రాక్షన్ పనులు 54 శాతం పూర్తయ్యాయని, ఈ ఏడాది డిసెంబర్ చివరి కల్లా మిగిలిన డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులను పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. బుడమేరు వరద నుండి విజయవాడను కాపాడేందుకు అవసరమైన పూడికతీక, విస్తరణ పనులను యుద్ద ప్రాతిపదికపై నిర్వహించడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. బుడమేరకు పడిన మూడు గండ్లను పూడ్చేందుకు రూ.23 కోట్లతో సి.సి. వాల్ నిర్మాణపనులు వేగవంతంగా జరుగుచున్నాయన్నారు. బుడమేరు డైవర్షన్ కెనాల్ ప్రస్తుత సామర్థ్యం 17,500 క్యూబిక్ మీటర్లు మాత్రమే నని దీన్ని 37,500 క్యూబిక్ మీటర్లకు పెంచేందుకు అసరమైన అంచనాలను వారం రోజుల్లో సమర్పించాలన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారులు వెంకటేశ్వరరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## తరకటూరులో శ్రీభూసమేత స్వయంభూ చెన్నకేశవస్వామి వారి పునః ప్రతిష్ఠా మహోత్సవం





**పెడన,జూన్ 6 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం తరకటూరు గ్రామంలో శ్రీ భూ సమేత స్వయంభూ చెన్నకేశవ స్వామి ఆలయం ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ వారి సతీమణి కాగిత శిరీష స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనంతో ఆధ్యాత్మికానందాన్ని పొందారు. పూజారులు వేద మంత్రోచ్చారణలతో శోభాయమానంగా ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. శోభాయాత్ర అన్నదాన కార్యక్రమాలు భక్తుల హృదయాలను గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి గుడి చైర్మన్ కాట్రగడ్డ కేశవ డీసీ చైర్మన్ పోతన లక్ష్మీ స్వామి నాయుడు కూటమి నాయకులు కాట్రగడ్డ సత్యనారాయణ ఎర్రపోతు అయ్యప్ప కేశవ కాట్రగడ్డ రత్నబాబు శయన సోమయ్య కాట్రగడ్డ కృష్ణ రాంబాబు కట్టా మునేశ్వరరావు ఎన్ ఏ బేగ్ అంబటి అయ్యప్ప ఎర్రపోతు శివయ్య తమ్మన శ్రీనివాసరావు ఎర్రంశెట్టి సతీష్ ఈవో ఆంజనేయస్వామి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసే వ్యక్తి సత్యనారాయణ రెడ్డి

### - నేడు పదవి విరమణ అభినందన సభ



**విజయవాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** అంకిత భావంతో పనిచేసే స్వభావం, ముక్కుసూటి వ్యవహారం, పదిమందికి ఉపయోగపడే మనస్తత్వం కలిగిన వ్యక్తి కడప జిల్లా ఇంటర్ విద్యా అభివృద్ధి అధికారి హోదాలో విజయవాడ వాసి శివ సత్య న్నారాయణ రెడ్డి పదవీవి రమణ చేయడం బాధాకర మైనా ఉద్యోగ పరంగా తప్పని సరి. వృక్షశాస్త్ర అధ్యాపకుడిగా పదవిని చేపట్టి ప్రిన్సిపాల్ గా, ఆర్. ఐ. ఓ గా, డి. ఇ. ఓ గా వివిధ హోదాలలో పనిచేసిన సత్యన్నారాయణ రెడ్డి ఎంతోమంది విద్యార్థులను ఉద్యోగస్తులు గా తీర్చి దిద్దారు. క్రమశిక్షణ కు మారుపేరుగా, సమయపాలన తో తనకు లభించిన ప్రతిపనిని ఎంతో అంకిత భావం తో పనిచేసి ఉన్నత అధికారుల మన్ననలను అందుకున్నారు. ఆయన విద్యారంగానికి అందించిన సేవలకు రాష్ట్ర ఆదర్శ ఉపాధ్యాయుడు తో పాటు అనేక అవార్డు లు అందుకుని అవార్డు లకు వన్నె తెచ్చారు. ఆయన పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా దశాబ్దకాలం పాటు పనిచేసి ఇటీవలే కడప కు డీఇవిఓ గా వెళ్ళారని ఆయన ఆధ్వర్యంలో పనిచేసిన కాలం ఎంతో ఆనందంగా గడిచి వృత్తి పరంగా ఎంతో సంతృప్తి గా పనిచేశామని అధ్యాపకులు బాలరాజు, శేఖర్ బాబు, వెంకటేశ్వర్లు, అమూల్య కుమార్, మంజులా సుందరి, డాక్టర్ పామర్తి లీలావతి, నిర్మల జ్యోతి, సంధ్యారాణి, అనితకుమారి, మహేశ్వరీ, ఉషాకిరణ్ తదితరులు సత్యనారాయణ రెడ్డికి అభినందనలు తెలిపి దుశ్శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించడం జరుగుతుంది. ఆయనను సత్కరించుకునే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



**తిరువూరు,జూన్ 6 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గం ఈ రోజు పుట్టిన రోజు జరుపుకుంటున్న తిరువూరు నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాసరావు గారిని అమరావతిలో కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేసి అనంతరం శాలువాతో సన్మానించిన గౌరవ శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందించిన ఎమ్ ఎల్ ఎ కాగిత



**పెడన,జూన్ 6 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం రామవరపుమోడి గ్రామస్తులు కాగిత పైడమ్మ గత కొంతకాలంగా అనారోగ్యం తో హాస్పిటల్లో చికిత్స పొందింది. ఆ చికిత్స నిమిత్తం అయిన ఖర్చులు ఆసుపత్రి ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1,54,653 మంజూరు చేసారు. ఈ మొత్తాన్ని చెక్కు ద్వారా నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం అందించారు.

# దక్షిణ భారతదేశం లో నూతన టీవీసీ తో ఆశీర్వాద్ ఆటా ప్రచారం

- నాణ్యత ప్రమాణాలపై హామీతో ఆశీర్వాద్ ఆటా
- క్వాలిటీ సర్టిఫికెట్'ను పరిచయం చేసిన ఆశీర్వాద్ ఆటా
- ఆశీర్వాద ఆటా నూతన ప్రచారకర్తగా ప్రముఖ నటి స్నేహ




**గుంటూరు,జూన్ 6 (వార్తాప్రభ) :** భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ & ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ 'ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ & అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. 'నాణ్యత హామీ? పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వసాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్ తో, శ్రేష్ఠతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్ఠత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు. గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

# అక్షయపాత్ర వంటశాలకు భూమి పూజ

**కాకినాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** అక్షయపాత్ర ఫౌండేషన్ ఓఎన్జీసీ కాకినాడ, కోకనాడ అన్నదాన సమాజం,రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో కేంద్రీకృత మధ్యాహ్న భోజన వంటశాల నూతన భవన నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ జరిగింది. కాకినాడలో అక్షయ పాత్ర ఫౌండేషన్ 2014లో రామారావుపేట కమ్యూనిటీ హాల్‌లో తాత్కాలిక వంటశాల ద్వారా కార్యక్రమం ప్రారంభమైంది. అర్బన్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో 11,000 మంది విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు.2019లో కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్ సహకారంతో ఫేజ్-1 వంటశాల ప్రారంభమై 78 పాఠశాలలలో 15,000 మంది పిల్లలకు భోజనం పంపిణీ చేస్తున్నారు.11 ఏళ్ల సేవలో 30 కోట్లకు పైగా భోజనాలు పంపిణీ చేయబడినవి.నూతన కేంద్రీకృత మధ్యాహ్న భోజన వంటశాల (ఫేజ్-2)ద్వారా రోజుకు 3 గంటలలో 25,000 భోజనాలు తయారు చేయగల సామర్థ్యం కలదు. సదుపాయాలు: ఐఎస్ఐ వో ప్రమాణాలు కల వంటశాల మౌలిక సదుపాయాలు గంటకు 2 టన్నుల సామర్థ్యం కల బాయిలర్లు,గంటకు 5,000 లీటర్ల రివర్స్ ఓస్మోసిస్ నీటి శుద్ధి కేంద్రం, అధిక సామర్థ్యం కల బియ్యం, కూరగాయల ప్రాసెసింగ్ యూనిట్లు,ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్,సోలార్ పవర్ వ్యవస్థ,బయో గ్యాస్, ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్, ఫుడ్ సేఫ్టీ శిక్షణ కేంద్రం, సిబ్బంది వసతి గదులు, ధాన్య నిల్వ గోదాములు,ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 11 కేంద్రీకృత వంటశాలల ద్వారా 1.4 లక్షల మందికి పైగా పిల్లలకు రోజూ భోజనం అందిస్తున్నారు.వాటిలో 4 వంటశాల కు ఐఎస్ వో ప్రమాణాల కలిగి ఉన్నాయి. ఓఎన్జీసీ కాకినాడ: ఫేజ్-2 వంటశాల నిర్మాణానికి



రూ.18.2 కోట్లు సిఎస్ ఆర్ నిధుల ద్వారా విరాళం,కోకానంద అన్నదాన సమాజం: 2 ఎకరాల భూమిని నామమాత్రపు రుసుముతో అద్దెకు ఇవ్వడం,కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్: 2019లో ఫేజ్-1 వంటశాల దాతలు.భూమిపూజ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా అక్షయ పాత్ర ట్రస్టీ,హరే కృష్ణ మూమెంట్ ఇండియా ప్రెసిడెంట్ సత్య గౌర చంద్ర దాస, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలి, ఓఎన్జీసీ సిజిఎం రజత్ మల్హోత్రా, ఓఎన్జీసీ సర్ఫేస్ మేనేజర్,ఈడీ ప్రభాల్ సేన్ గుప్తా,ఓఎన్జీసీ సిజిఎం.సంజయ్ లాల్, కోకనాడ అన్నదాన సమాజం ఈవో పీవీవీ సత్యనారాయణ మూర్తి, వాకలపూడి పంచాయితీ ప్రత్యేక అధికారి ఎమ్మెస్సార్ ఆంజనేయులు అక్షయపాత్ర ఫౌండేషన్ ఉత్తర ఆంధ్ర క్లస్టర్: విశాఖపట్నం,శ్రీకాకుళం, విజయనగరం,తూర్పు గోదావరి డా.నిష్కించన భక్త దాస తదితరులు పాల్గొన్నారు.

# పనిగంటల పెంపు దుర్మార్గం -(సిఐటియు)




**తిరువూరు,జూన్ 6 (వార్తాప్రభ) :** మహిళా కార్మికులను రాత్రిపూట పని చేయించాలని మంత్రివర్గంలో నిర్ణయించడం చాలా దుర్మార్గమైన చర్య సిఐటియు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పనిగంటలు పెంచడాన్నీ, నిరసిస్తూ తిరువూరు బోసు బొమ్మ సెంటర్లో లో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వి నాగరాజు, సిఐటియు మండల కార్యదర్శి బలగాని.వెంకటేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పనిగంటలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నదని వారు అన్నారు. కార్మిక సంక్షేమం దృష్ట్యా లేబర్ కోడ్స్ అమలును రాష్ట్రంలో నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. 8 గంటల పనికోసం పోరాడి సాధించుకున్న కార్మికవర్గంపై 12 గంటల పనిని రుద్దుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజా వ్యతిరేకం మని ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కార్మికుల రక్తమాంసాలు పిండి కార్పొరేట్లకు ఇబ్బడిముబ్బడిగా లాభాలు కట్టబెట్టేందుకే చంద్రబాబు, కూటమి ప్రభుత్వం వ్యవరిస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా ఈ నిర్ణయాలు తీసుకున్నదిని అన్నారు.శాస్త్ర సాంకేతిక అభివృద్ధి జరుగుతున్న కాలంలో విస్తరించి మానవ శ్రమను తగ్గిస్తున్న ఆధునిక యుగంలో పనిగంటలు తగ్గించాల్సింది పోయి పెంచడం దారుణమని అన్నారు. పైగా కనీస వేతనాలు పెంచడానికి కూటమి ప్రభుత్వం సిద్ధపడలేదుని. ఒకవైపు రోజురోజుకి ధరలు పెరిగి శ్రామికుల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయిని. కొనుగోలు శక్తి తగ్గి ఆర్థిక మాంద్యానికి దారితీస్తున్నదిని అన్నారు. ఈ స్థితిలో పనిగంటలు తగ్గించి అదనపు ఉపాధిని కల్పించాల్సిందిపోయి నిరుద్యోగాన్ని పెంచే ఈ చర్య అభివృద్ధి నిరోధకమైంది. తక్షణం లేబర్ కోడ్స్ ను, దాని అనుబంధ రూల్స్ ను ఉపసంహరించుకోవాలని అన్నారు. దీనికి వ్యతిరేకంగా జూలై 9న జరగనున్న జాతీయ సమ్మెకు యావత్ కార్మికవర్గం ఐక్యంగా ఈ దాడిని ప్రతిఘటించాలని అన్నారు.రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకుపోతే రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పుడైతే మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఇలాంటి సందర్భంలో సాధికార పేరుతో 24 గంటలు రాత్రిపూట కూడా మహిళలు పనిచేయాలని రాష్ట్ర క్యాబినెట్లో తీర్మానించడం చాలా సిగ్గు అని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం నాగేంద్ర ప్రసాద్ అన్నారు నేడు ప్రధాన అధికారంలో ఉన్న కుటుంబ సభ్యులు బయటికి రావాలంటే బందోబస్తు లేకుండా ఎక్కడైనా వస్తున్నారా అనే వారన్నారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ తీర్మానాన్ని రద్దు చేయాలని లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆకుల రవి పంతంగి శ్రీనివాసరావు%ఎ% తిరుపతిరావు ఎం ప్రకాష్ రావు ఎల్లమందల ఉమా రవి ప్రజా సంఘాల నాయకులు సాంబార్ వెంకటేశ్వర్లు జివి రత్నం, ఎండ్రాజు సత్యనారాయణ షేక్ నాగుల్ మీరా తుపాకుల కృష్ణ మరియు కార్మికులు ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# బుడమేరు వరద నివారణ పనులను వేగవంతం చేయండి

- అధికారుల నిరంతరం పర్యవేక్షణ ఉండాలి
- వెలగలేరు వద్ద పులివాగు గండ్లు పూడ్చివేత పనులు పరిశీలించి జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ





**జి.కొండూరు,జూన్ 6 (వార్తాప్రభ) :** గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, వర్షాకాలం నేపథ్యంలో బుడమేరు వరద శాశ్వత నివారణకు సంబంధించి చేపట్టిన ఫ్లడ్ డ్యామేజ్ రెస్టొరేషన్ (ఎఫ్‌డీఆర్), ఇతర పనులను యుద్ధప్రాతిపదికన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ జి.కొండూరు మండలం వెలగలేరు వద్ద రెగ్యులేటరీ, బుడమేరు దానికి సంబంధించిన పులివాగు, బుడమేరు డైవర్షన్ ఛానల్ ప్రాంతంలో అధికారులతో కలిసి గండ్లు పూర్చివేత పనులు పరిశీలించారు.ఇప్పటికే చేపట్టిన పనులు, వాటిలో పురోగతి, ఇంకా అవసరమైన సమయంతో పాటు క్యాచ్ మెంట్ ఏరియా, గండ్లు పడిన ప్రాంతాలు తదితరాలకు



సంబంధించి మ్యాపులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. బుడమేరు వరదలకు శాశ్వత పరిష్కారంగా ఏజెన్సీ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించి, వీలైనంత త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశాలిచ్చారు. రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అదనపు మెషినరీ, సిబ్బందిని సమకూర్చుకోవా లని ఆదేశించారు. రోజువారీ వర్క్ షెడ్యూల్ ప్రకారం పనుల పూర్తికి కృషిచేయాలని, నిరంతరం పనుల పరోగతిని సమీక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఇరిగేషన్ ఎస్ఈ ఆర్.మోహన్‌రావు, విజయవాడ స్పెషల్ డివిజన్ ఈఈ పి.గంగయ్య, స్థానిక ఎంపిపి వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, కాంట్రాక్టర్ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కవులూరులో గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ





**జి.కొండూరు,జూన్ 6 (వార్తాప్రభ) :** మండలంలోని కవులూరు గ్రామములో మండల పరిషత్ నిధులు రూ. 4 లక్షతో చేపట్టిన గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక మండల పరిషత్ అధ్యక్షురాలు వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ జి.కొండూరు మండల జెడ్ పి టి సి మందా జక్రధరరావు, గ్రామ సర్పంచ్ కొండా మరియమ్మ, పలువురు వైసీపీ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.గత ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలలో సంభవించిన వరదల కారణంగా రహదారి ధ్వంసం అయ్యింది. దీంతో వ్యవసాయ పనుల నిమిత్తం పొలాల్లోకి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నామని రైతులు ఎంపిపి లక్ష్మీ తిరుపతమ్మ దృష్టికి తీసుకువచ్చా రు.వెంటనే ఆమె రోడ్డును సరిచేసేందుకు మండల పరిషత్ నుంచి రూ. 4 లక్షలు కేటాయించారు.ఈ పనులను కాంట్రాక్టర్ పూర్ణచంద్రరావు చేస్తున్నారు. గ్రామంలోని ఆర్ అండ్ బి రహదారి నుంచి చెరుకూరి శివాజీ గణేష్ పొలం వరకు 480 మీటర్ల మేర గ్రావెల్ రోడ్డు వేస్తున్నారు.అలాగే గ్రామ శివారులోని నల్లవాగు వద్ద పడిన గండ్లు పూడ్చివేత పనుల కూడా ఎంపిపి లక్ష్మీ తిరుపతమ్మ పరిశీలించారు.ఎంపిపి వెంట వైసీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు చెరుకూరి సాంబశివరావు, బెజవాడ వీరయ్య, బొర్రా నరేంద్ర, చెరుకూరి శ్రీనివాసరావు, ఈలప్రోలు శ్రీనివాసరావు, ఈలప్రోలు నాగేశ్వరావు,రాంబాబు ఉన్నారు.

## వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతి సాధించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి



**కాకినాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి జియమునా నాగ దేవి పర్యావరణ దినోత్సవం- 2025 సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి సాధించినట్లు ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ప్రపంచ పర్యావంణ దినోత్సవం-2025 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ, కాకినాడ జిల్లాలో 4వ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యార్థులకు జిల్లా స్థాయి డ్రాయింగ్ వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ జి.యమునా నాగదేవి చక్కని ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో "పర్యావరణ పరిరక్షణ" అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల విజేతలకు పర్యావరణ దినోత్సవ వేడుకలలో జిల్లా ఫారెస్టు ఆఫీసర్ డి.రవీంద్రనాథ్ రెడ్డి జ్ఞాపికలను మరియు ప్రశంసా పత్రాలను అందించారు. ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థిని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జి ఎన్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి. తేజేశ్వరరావు,అధ్యాపకులు అభినందించారు.

## ఆవిష్కరణ ఆధారిత పరిష్కారమైన బికోట ను విడుదల చేసిన బేయర్




**కర్నూలు,జూన్ 6 (వార్తాప్రభ) :** వ్యవసాయం , ఆరోగ్య సంరక్షణ వంటి జీవ శాస్త్ర రంగాలలో అత్యున్నత సామర్థ్యాలు కలిగిన ప్రపంచ సంస్థ అయిన బేయర్, కాండం తొలుచు పురుగులను సమర్థవంతంగా నివారించడంలో వరి రైతులకు సహాయపడటా నికి రూపొందించిన కొత్త ఉత్పత్తి బికోట ను విడుదల చేసినట్లు బేయర్ క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు తెలిపారు. బేయర్ ఆధ్వర్యంలో పలు ఆవిష్కరణల తర్వాత బికోట ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ హానికరమైన కీటకాల నుండి మెరుగైన రక్షణను అందించడానికి బికోట బేయర్ యొక్క ప్రత్యేకమైన ఆవిష్కరణను మిళితం చేస్తుంది. జూన్ 2025 నుండి పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, పశ్చిమ యుపి , పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణతో సహా వరి పండించే కీలక రాష్ట్రాలలో బికోట అందుబాటులో ఉంటుందన్నారు. కాండం తొలుచు పురుగులు వరి పంటలకు అత్యధిక స్థాయి నష్టాన్ని కలిగిస్తాయి, దీని వలన దిగుబడి తగ్గుతుంది. ఈ చీడ పీడల పై బికోట త్వరగా పనిచేస్తుంది మరియు దీర్ఘకాలిక పంట రక్షణను అందిస్తుందన్నారు. ఒకే ఒక సారి వినియోగంతో, రైతులు మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇతర పరిష్కారాలతో పోలిస్తే ఎక్కువ కాలం పాటు అదనపు రక్షణను పొందవచ్చు. అదనంగా, ఇది మెరుగైన వేర్లు మరియు పిలకలు అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది, మొత్తం పంట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులలో కాండం తొలుచు పురుగుల ఉధృతిని నియంత్రించడంలో కీలక సవాలును పరిష్కరించడానికి సహాయపడుతుంది , అధిక దిగుబడిని నిర్ధారిస్తూనే ఉంటుందని తెలిపారు.

# పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

● ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం,బక్రీద్ పండుగ సందర్బంగాకులమతాలకు అతీతంగా సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్, వెటర్నరీ,విధ్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు,అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు.ప్రజలు శాంతియుతంగా,సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులకు సహకరించాలని తెలిపారు.ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్ధన కార్యక్రమాల సమయాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇప్పటికే ప్రధాన కూడళ్ళలో పోలీస్ పికెట్లు,పోలీసుల పర్యవేక్షణ,నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లా పరిధిలో పశువుల అక్రమ రవాణా నివారించడానికి,చట్ట విరుద్ధ చర్యల కట్టడికి ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు.పాడి ఆవులను, లేగ దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు.ప్రధానంగా నిబంధనలకు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకోరావద్దని,చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.మత సామరస్యానికి భంగం కలిగించే దురుద్దేశంతో విచక్షణ మరచి జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలేవరూ నమ్మవద్దని అన్నారు.. అత్యవసర సమయంలో డయల్ 100 నకు,స్దానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్ల వారిగా హిందు,ముస్లిం మత పెద్దలు,ఇతర అధికారులతో కలిసి శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్బంగా ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముగిసిన స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ కోచింగ్ క్యాంప్స్

**సమ్మర్ కోచింగ్ క్యాంప్స్ కు విశేష స్పందన**

**క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి**





**హైదరాబాద్, జూన్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వేసవి గత నెల 40 రోజుల నుండి ఘనంగా నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు విజయవంతంగా ముగిసాయి. 33 జిల్లాల తో పాటు హైదరాబాద్ నగర కేంద్రంలోని స్పోర్ట్స్ స్టేడియంలో ముమ్మరంగా ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు కొనసాగాయి. ఇవి స్టేడియంలో జరిగిన ముగింపు ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిలు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనీ బాలాదేవిలు హాజరైనారు. ఈ సందర్భంగా ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలు గతంలో కన్నా రెట్టింపు ఉత్సాహంతో విజయవంతంగా కొనసాగడం అభినందనీయమని అన్నారు. దసరా సెలవుల్లో కూడా వింటర్ కోచింగ్ క్యాంప్స్ నిర్వహించేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేయాలని ఆయన సూచించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు గతంలో కన్నా రెట్టింపు సంఖ్యలో పాల్గొన్నారని, ఈ శిబిరాల్లో పాల్గొన్న చురుకైన విద్యార్థులను భావి ఛాంపియన్లుగా తీర్చినందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పకడ్బందీ ప్రణాళికతో కృషి చేస్తుందని తెలిపారు మరిన్ని వినూత్న కార్యక్రమాలకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ శ్రీకారం చూడ్తోందని ఆయన తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోని బాలాదేవి మాట్లాడుతూ, స్పోర్ట్స్ అథారిటీ కోచులు సిబ్బంది అందరి సహకారంతో స్పోర్ట్స్ థర్టీ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్,అనిత,సుజాత పద్మావతి స్పోర్ట్స్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి మమత స్పెషల్ ఆఫీసర్ స్పోర్ట్స్ భాష, ఇంజనీర్ అశోక్ కుమార్ వివిధ స్టేడియాల కోచులు, అడ్మినిస్ట్రేటర్లు మినిస్ట్రియల్ సిబ్బంది నాలుగో తరగతి సిబ్బంది హాజరైనారు. సరూర్నగర్ స్టేడియంలో జరిగిన ముగింపు ఉత్సవాలకు మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్, సైక్లింగ్ విలోడ్రోమ్ లో జరిగిన ముగింపు ఉత్సవాలకు మాజీ కేంద్రమంత్రి ఎస్ వేణుగోపాల చారి హాజరయ్యారు.

# పాఠశాలలోప్రొఫెసర్ జయశంకర్ బడిబాట గ్రామ సభ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండల కేంద్రంలోని పి ఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు రేవంత్ సర్కార్ జూన్ 6 నుంచి 19వ తేదీ వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రోగ్రామ్ నిర్వహించాలని నిర్ణయించింది పాఠశాల విద్యాశాఖ అధికారులు ఏ ఎం ఓ సైదులు ఏ ఎస్ ఓ సతీష్ ప్రధానోపాధ్యాయురాలు కె పూర్ణమ్మ మాట్లాడుతూ పాఠశాలల్లో మరమ్మతులు పూర్తి చేసుకుని జూన్ 12వ తేదీన విద్యా సంవత్సరం పునఃప్రారంభం అవుతాయని పాఠశాలలను సుందరంగా అలంకరించాలని బడులలో పండగ వాతావరణం తీసుకురావాలని విద్యాశాఖ భావిస్తుంది అన్నారు తల్లిదండ్రులను గ్రామస్థులను భాగస్వామ్యం చేస్తూ స్వాగతం పలకాలని మీటింగ్ (పీటీఎం) నిర్వహించాలనిబడిబాట షెడ్యూల్ 2025 రోజువారీ కార్యక్రమాలు జూన్ 7న ఉపాధ్యాయులు ప్రతి ఇంటిని సందర్శించి బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించాలనిజూన్ 8, 9, 10 తేదీల్లో కరపత్రాలతో ఇంటింటి ప్రచారం చేయాలి అన్నారు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన చేపట్టి డ్రాపౌట్ పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేలా ఏర్పాట్లు చేసుకోవాలని ప్రత్యేకావసరాలున్న పిల్లలను గుర్తించి అందుబాటులో ఉన్న భవిత కేంద్రాల్లో చేర్పించాలిజూన్ 6 వ తేదీన జూన్ 6 నుంచి 10.11.వ తేదీ వరకు నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందనిజూన్ 12న అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజాప్రతినిధులతో ప్రారంభించి అదేరోజు బడిలో చేరిన విద్యార్థులకు పాఠ్య నోట్ పుస్తకాలతోపాటు యూనీఫాం కూడా అందించడం జరుగుతుందనిజూన్ 13న ప్రజాప్రతినిధులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తల్లిదండ్రులు గ్రామస్థులతో మీటింగ్ ఏర్పాటు చేసి సామూహిక అక్షరాభ్యాసం బాలసభ నిర్వహించుకునిజూన్ 16న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ (లిప్) దినోత్సవం జరుపుకుంటూజూన్ 17న అన్ని పాఠశాలలలో సమీకృత విద్య బాలిక విద్యా దినోత్సవం నిర్వహించాలి అన్నారుజూన్ 18న తల్లిదండ్రులను గ్రామస్థులను పాఠశాలలకు ఆహ్వానించి తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన డిజిటలీకరణ ఇతర ఆధునిక సౌకర్యాలను చూపించి వాటి గురించి వివరించాలని జూన్ 19న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ముగింపు రోజు విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయాలి చెప్పారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎస్సీ వర్గీకరణ తోనే అమలుపరచాలి

**మాదిగ ఐక్యవేదిక**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**సుజాతనగర్ తహసిల్దార్ , ఎంపీడీవోలకు వినతి పత్రాలు అందజేసిన ఐక్యవేదిక నాయకులు ఇటీవల సుజాతనగర్ మండల ఎమ్మార్వో గా నూతన బాధ్యతలు చేపట్టిన కృష్ణ ప్రసాద్ ను మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల నాయకులు శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో స్వాగత శుభాకాంక్షలు తెలిపారు ,మండలంలో రెవిన్యూ విషయమై రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లారు, ఎంపీడీవో ఆఫీస్ ఇంచార్జ్ శ్రీనివాస్ కు పలు సమస్యల వినతి పత్రం అందజేశారు ,ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, కార్పొరేషన్ రుణాలు ఎస్సీ వర్గీకరణ తో మంజూరు చేయాలని అందులో వికలాంగులకు ప్రత్యేక కోట ఏర్పాటు చేయాలని, సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, బస్ షెల్టర్ లేక ప్రయాణికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, సెంటర్లో బస్టాండ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు, , ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, ఉపాధ్యక్షులు అంకి శెట్టి రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్వరరావు, సహాయ కార్యదర్శి తడిక మల్ల దిలీప్, దితరులు పాల్గొన్నారు

# ఓపెన్ జిమ్ ల ఏర్పాటుతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుంది

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ మే 6 (వార్తాప్రభ)** : జీడిమెట్ల డివిజన్ మహా నగర్ ఎస్టేట్స్ లో సుమారు 11 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్, పార్కును శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పిల్లలకు ఆటవిడుపుగా, పెద్దలకు శారీరక, మానసిక ప్రశాంతత చేకూర్చడంలో పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ లోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, పార్కులను అభివృద్ధి చేశామని అన్నారు. 2023 ఎన్నికల్లో చేసిన అభివృద్ధిని చూసి నియోజకవర్గ ప్రజలందరూ గెలిపించిన ఎమ్మెల్యేగా రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి, మహా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నార్లకంటి కుమార్, ఉపాధ్యక్షులు బి. రవీందర్, పి .సురేష్, ప్రధాన కార్యదర్శి డి. వెంకట్ రెడ్డి, కోశాధికారి ఎస్.ధర్మయ్య, సంయుక్త కార్యదర్శి కె. కవి రాజ్, ఈశ్వర్, సలహాదారులు శ్రీనివాస్, నర్సింగ్ రావు, గణేష్, కార్యనిర్వాహక కార్యదర్శి సత్యనారాయణ, వినోద్, శ్రీనివాస్, వెంకటేష్, రాజశేఖర్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి మురళీ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, యేసు, ఆటో బలరాం, నదీమ్ రాయ్, కుంట వేణు, నారాయణ, కాలే గణేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, బాల మల్లేష్, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రావెల్ బ్యాగ్ లో యువతి మృతదేహం కేసును చేదించిన పోలీసులు

● మృతురాలు నేపాల్ కు చెందిన తార బెహరా గా గుర్తింపు ● అక్రమ సంబంధమే హత్యకు గల కారణమని తెలిపిన పోలీసులు





**బాచుపల్లి జూన్ 6 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి,రెడ్డి ల్యాబ్స్ పక్కన కలకలం రేపిన ట్రావెల్ బ్యాగ్‌లో యువతి మృతదేహం కేసును పోలీసులు చేదించారు. బాల నగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ సురేష్ కుమార్ వివరాలు వెల్లడించారు. సీసీ కెమారాల ఆదారంగా నేపాల్‌కు చెందిన విజయ్ తోపా (26) ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బ్యాగ్ లో ఉన్న మృతదేహం మహిళ తారా బెహరా ( 33) ది గా గుర్తించారు. విచారణ లో రెండు నెలల క్రితం నేపాల్ నుండి ఇద్దరు పిల్లల తల్లి తారాబెహరా తో అక్రమ సంబంధం పెట్టుకుని హైదరాబాద్ కు తీసుకొచ్చిన నిందితుడు ఒప్పు కున్నాడు. నిందితుడు విజయ్ తోపా బౌరంపేట్ లోని ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నడు. మృతురాలు తారా బెహరా రెండు నెలల గర్భవతి కావడంతో విజయ్ తోఫా తో గొడవలు రాజకున్నాయి. ప్రెగ్నెంట్ విషయం లో ఇద్దరికి గొడవ జరుగుతున్న నేపథ్యంలో తారా మెహరా మెడకు చున్నీ చుట్టి మే 23 న హత్య చేసి ట్రావెల్ బ్యాగ్‌లో పెట్టి రెడ్డీస్ ల్యాబ్ పక్కన పడేసాడని, నిందితుడు పై ఎఫ్ఆర్ నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు డిసిపి తెలిపారు.

# వార్తా ప్రభ
# హైదరాబాద్

## ఎమ్మెల్యే కెపి వివేకానంద్ చేతుల మీదుగా “హోటల్ తులిప్స్ గ్రాండ్” ప్రారంభం





**కుత్బుల్లాపూర్ మే 6 (వార్తాప్రభ)** : సూరారం ప్రధాన రహదారిలోని మల్లారెడ్డి హాస్పిటల్ ప్రక్కన నూతనంగా ఏర్పాటుచేసిన “హోటల్ తులిప్స్ గ్రాండ్” ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై “హోటల్ తులిప్స్ గ్రాండ్” ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సేవారంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలలో హోటల్ రంగం ఒకటని, ఇప్పటికే అనేక శాఖలను ఏర్పాటుచేసి ప్రజలలో మంచి పేరును సంపాదించిన హోటల్ తులిప్స్ గ్రాండ్ సూరారం శాఖ మరింత దినదినాభివృద్ధి చెందాలన్నారు. రెస్టారెంట్ తో పాటు, బ్యాంకెట్ హాల్ లను ఏర్పాటు చేయడం ద్వారా శుభకార్యాలు నిర్వహించుకునే వారికి హోటల్ తులిప్స్ గ్రాండ్ అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, విజయ్ శేఖర్ గౌడ్, హేమలత సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, రాజ్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, జూన్ 6(వార్తాప్రభ):** :ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్ జన్మదిన వేడుకలు బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో ఘనంగా జరిగాయి.శుక్రవారం వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఖైరతాబాద్ మహా గణపతి కర్ర పూజలు రానున్న అతిథులు

**ఆహ్వానించిన ఉత్సవ కమిటీ**



**హైదరాబాద్:జూన్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** ఖైరతాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగే మహా గణపతి కర్ర పూజ (తొలి పూజ) ఈ నెల 6న శుక్రవారం సాయంత్రం జరగనుందని ఖైరతాబాద్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ తెలిపాయి. ఈ పూజలకు ఖైరతాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దానం నాగేందర్ , రాజ్య సభ సభ్యుడు అనిల్ యాదవ్ , మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి , కార్పొరేటర్ శ్రీమతి విజయారెడ్డి లతో పాటు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ లను ఆహ్వానించినట్లు తెలిపారు. ఉత్సవాలను రెండు కమిటీలుగా కాకుండా అడ్ హక్ కమిటీగా ఏర్పడి ఉత్సవాలు జరుపాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, మాజీ మంత్రివర్యులు దానం నాగేందర్ సూచించారని తెలిపారు. అతిథులను ఆహ్వానించిన వారిలో మాజీ కార్పొరేటర్ జి.కృష్ణ యాదవ్, బాక్సర్ అశోక్, మహేందర్ బాబు, చందూ, మహేష్ యాదవ్, కుమార్, గంగాధర్ యాదవ్, కె.రాజు, రాజేందర్ యాదవ్, కృష్ణ, రాము, ఎ.రాజు యాదవ్ తదితరులు ఉన్నారు.



# ఎడిటోరియల్

## ముద్రగడ గ్రాఫ్ ని కూటమి పెంచిందా ?

ముద్రగడ పద్మనాభ రెడ్డి అలియాస్ పద్మనాభం ఒంటరి వారు కాదు అని మాజీ మంత్రి వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. అదే నిజం అయింది. ఆయన ఎన్నికల రాజకీయానికి దూరంగా ఉన్నా ఆయన మద్దతు ఇచ్చిన వైసీపీ అభ్యర్థి పిఠాపురంలో ఓడి బంపర్ మెజారిటీతో పవన్ కళ్యాణ్ గెలిచినా దాని ఫలితంగా తన ఒంటి పేరునే మార్చుకుని నాకెందుకొచ్చిన రాజకీయం అని చాన్నాళ్ళుగా మౌన ముద్రలో ఉన్నా ముద్రగడ పవర్ ఏ మాత్రం తగ్గలేదని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. ముద్రగడ పేరులోనే ఒక పవర్ ఉంది. ఆయన 1990 దశకంలో ఒక ఫైర్ బ్రాండ్ గా ఉంటూ కాపు ఉద్యమాన్ని నడిపారు. ఎవరినీ లెక్క చేయని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉమ్మడి ఏపీలో ముద్రగడ దీక్షకు దిగి వచ్చింది. ఆనాటి ఉమ్మడి ఏపీ సీఎం గా ఉన్న కోట్ల విజయభాస్కర రెడ్డి జీవో 30 పేరుతో కాపులను బీసీలలో చేరుస్తున్నామని పేర్కొంటూ ముద్రగడ దీక్షకు అపరిమిత విజయం అందించారు. అలా మారుమోగిన ముద్రగడ పేరు ఇపుడు కూడా అలాగే ఉందని అంటున్నారు. టీడీపీలో కూడా ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసి చంద్రబాబుతో కూడా సహచరుగా ఒకనాడు ఉన్న ముద్రగడ 2014 నుంచి బాబుని పూర్తిగా వ్యతిరేకిస్తూ వస్తున్నారు. కాపులను బీసీలలో చేరుస్తామని బాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీని పట్టుకుని ముద్రగడ ఆ సమయంలో అతి పెద్ద ఉద్యమమే నడిపారు. దాంతో బాబుతోనే నేరుగా ఢీ కొట్టారు. ఆ తరువాత ముద్రగడని పోలీసులు నిర్బంధించడం వంటివి జరిగాయి. అదే విధంగా తుని సభలో జరిగిన విధ్వంసం వల్ల రత్నాచల్ ఎక్స్ ప్రెస్ తగులబడిపోయింది. దానికి బాధ్యుడిగా ఉద్యమ నేత ముద్రగడ సహా కీలక నేతల మీద కేసులు నమోదు అయ్యాయి. అలా ముద్రగడ చాన్నాళ్ళ పాటు కేసుల పని మీద విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టులో తిరిగారు. ఇక ఏపీలో 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముద్రగడ మీద ఉన్న కేసులను ఆయనతో పాటుగా కాపు ఉద్యమ నేతల మీద కేసులను కొట్టేసింది. అదే విధంగా తుని రైలు దగ్ధం కేసులో తిరిగి అప్పీల్ కు వెళ్లాలని కూటమి ప్రభుత్వం భావించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కానీ ఇరవై నాలుగు గంటలు తిరగకుండానే ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నారు.దాంతో తెర వెనక ఏమి జరిగి ఉంటుంది అన్నది బయటకు రాకపోయినా ముద్రగడ పరపతి అమాంతం పెరిగింది అని అంటున్నారు. ఈ కేసులను తిరగతోడితే ఏడు పదుల వయసులో ఉన్న ముద్రగడకు ఇబ్బంది అవుతుంది. కానీ అంతకంటే కూటమి ప్రభుత్వానికి రాజకీయ సవాళ్ళు ఎదురవుతాయని అంటున్నారు. అసలే ముద్రగడ మొండి ఘటంగా పేరు పొందారు. ఆయన తన పేరుని మార్చుకుంటాను తానుగా చెప్పి ఎవరూ డిమాండ్ చేయకపోయినా మార్చేసుకున్నారు. అలాంటిది ఇపుడు ఈ కేసులు తిరగతోడితే కచ్చితంగా ముద్రగడ సీన్ లోకి వస్తారు అని అంటున్నారు. ఆయన కనుక వస్తే కాపు సమాజం మరోసారి ఆయన వెంట ఉంటుందని అది అంతిమంగా కూటమికే చేటు తెస్తుందని తలచే ఈ విధంగా చేశారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే ముద్రగడ ఇపుడు వైసీపీలో ఉన్నారు. ఆయన ఏమి చేసినా ఆయన ఆందోళనల వెనక వైసీపీ ఉంటుంది. ఆ విధంగా రాజకీయంగా వైసీపీకే మేలు జరుగుతుంది. దాంతో అది జరగకూడదు అన్న ముందు చూపుతోనే ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నారు అని అంటున్నారు. ఏది ఏమైనా గత కొంతకాలంగా వార్తల్లో లేని ముద్రగడకు ఈ విధంగా అయాచితంగా ప్రచారం కూటమి ప్రభుత్వం కల్పించినట్లు అయింది అని అంటున్నారు. కూటమి వెనక్కి తగ్గడానికి కారణాలు ఏవి అయినా ముద్రగడ వెంట కాపులు ఉన్నారన్న సంకేతాన్ని పరోక్షంగా అందించడం ద్వారా ఆయన గ్రాఫ్ ని అమాంతం పెంచినట్లు అయింది అని అంటున్నారు. మరి ఇవన్నీ జాగ్రత్తగా గమనిస్తున్న ముద్రగడ సరైన సమయం చూసుకుని మరీ తన వాయిస్ ని ఈసారి స్ట్రాంగ్ గానే వినిపించడం ద్వారా జనం ముందుకు వస్తారు అని అంటున్నారు.

# మాజీ మంత్రి వెలంపల్లిని కలిసిన ఎండియు ఆపరేటర్లు





**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక బ్రాహ్మణ వీధిలోని, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శుక్రవారం ఎండియు వాహనదారులు మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావుని కలిసి ఎండియు వాహనాలను కొనసాగించాలని , తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తమ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలనీ కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల అవస్థలను తొలగించేందుకు వైసిపి హయాంలో జగనన్న ప్రవేశపెట్టిన విప్లవాత్మక వ్యవస్థ 'ఇంటి వద్దకే రేషన్'ను కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా రద్దు చేయడం దుర్మార్గమన్నారు. కేవలం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారనే దుగ్ధతో, ఆయన ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంస్కరణలను జీర్ణించుకోలేక కోట్లాది మంది పేదలకు సేవలందిస్తున్న ఎండీయూలపై, వాలంటీర్ల పై విషం చిమ్ముతూ ఆ వ్యవస్థలకే మంగళం పాడారని మండిపడ్డారు. ఎండియు వాహనదారులపై కూటమి ప్రభుత్వం కుట్రలు మానుకోవాలని, కరోనా లాంటి విపత్కర సమయంలో కూడా ఎండీయూ ఆపరేటర్లు ప్రజల ఇంటి వద్దకు సేవలందించారని వారిని కూటమి ప్రభుత్వ నాయకులు దొంగలుగా చూడడం సరైన పద్ధతి కాదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆగస్టు నెలలో సంభవించిన వరదలలో ఎన్నడు లేనివిధంగా విజయవాడ నగరం అతలాకుతలమైందని అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎండియు వాహనాలను వినియోగించుకున్న కూటమి ప్రభుత్వం ఎండియు ఆపరేటర్ల పై తమ తీరును మార్చుకోవాలన్నారు. ఎండియు ఆపరేటర్ల పై పునరాలోచన చేసి వారిని విధులలో కొనసాగించాలని, వారికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎండియు ఆపరేటర్లకు ఎల్లపుడు తమ మద్దతు ఉంటదని తెలిపారు.

# మసుల బీచ్ ఫెస్టివల్లో ప్రత్యేక ఆకర్షణగా ఫుడ్ కోర్ట్, వివిధ ప్రాంతాలలో ప్రసిద్ది చెందిన వంటకాల రుచులు

**● మసుల బీచ్ ఫెస్టివల్ లో వివిధ ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన వివిధ రకాలైన ఫుడ్ స్టాల్, ఫుడ్ కోర్టులు, ఫాస్ట్ ఫుడ్స్, బిర్యానీ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ● ప్రత్యేక స్థాలులో బందరు లడ్డు**



**మచిలీపట్నం జూన్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బందరు కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన బందరు లడ్డు, బందర్ హల్వా రుచులు ఆస్వాదించేందుకు ప్రత్యేక స్థాలు కేటాయించగా బీచ్ ఫెస్టివల్ కు విచ్చేసిన అశేష జనవాహిని బందరు లడ్డు రుచులు ఆస్వాదిస్తున్నారు. అనకాపల్లి జిల్లాకు చెందిన మాడుగుల హల్వా, గోదావరి జిల్లాలకు చెందిన ప్రత్యేక వంటకాలు స్టాల్స్ ఏర్పాటు చేశారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఇమిటేషన్ జ్యువెలరీ మైక్రో ప్లేటింగ్ నగలు, ఆభరణాలు, బేవరేజెస్, ఫ్రూట్ పల్ప్, కోసియార్ కాజు వంటి స్టాల్స్ ఏర్పాటుతోపాటు ఏ ఎల్ ఈ ఏ పి ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. గోదావరి జిల్లాల ప్రత్యేక వంటకాలు, లేసుల అమ్మకాలు చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో జిల్లా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన చేనేత వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలు, ఏర్పాటు చేశారు.
ఆప్కో వస్త్రాలు ప్రత్యేక స్టాల్ ఏర్పాటు విజయ కృష్ణ మిల్క్ యూనియన్ పాల ఉత్పత్తులు ఉచిత న్యాయ సహాయం గురించి. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్లో ఉచిత న్యాయ సహాయం గురించిన సమాచారంతో పాటు వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. డి ఆర్ డి ఎ, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించారు అమ్యూజ్మెంట్ సంబంధించి చిన్నారులకు జైంట్ వీల్ కొలంబస్ తదితర వినోదం అందించే ఏర్పాట్లతో బీచ్ ఫెస్టివల్ ఆకర్షణీయంగా ఆహ్లాదంగా తీర్చిదిద్దారు

# శరవేగంగా జరుగుతున్న దుర్గాఘాట్ ప్రక్షాళన పనులు

*స్వయంగా పర్యటించి పనులు పర్యవేక్షించిన కార్యనిర్వహణాధికారి శీనానాయక్*







**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దర్శనం కొరకు ఇంద్రకీలాద్రి వచ్చే భక్తులు ముందుగా దుర్గా ఘాట్ లో కృష్ణానదిలో పుణ్య స్నానమాచారించి కొండ పైకి రావడం ఆనవాయితీగా ఉంది.ప్రతీ రోజు వేలాది మంది భక్తులు పుణ్య స్నానాలు చేసే దుర్గాఘాట్ లో పరిస్థితులు ఇబ్బంది కరంగా ఉండటంను ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె. శీనానాయక్ పలుమార్లు స్వయంగా పరిశీలించారు.మహిళలు దుస్తులు మార్చుకునే ప్రదేశాలు అనుకూలంగా లేకపోవడం, దుస్తులు మార్చుకునే ప్రదేశం నుండి నీరు మళ్ళీ నదిలో కలుస్తుండటం, మరుగు దొడ్లు సూచించే బోర్డులు లేకుండటం, మెట్ల మీద మట్టి పేరుకుపోయి ఉండటం, భక్తులు విచ్చలవిడిగా షాంపు, సబ్బులు వినియోగిస్తుం డటం, హాకర్స్ తమ పరధి దాటి ముందుకు వచ్చి భక్తుల రాక పోకలకు ఇబ్బంది కలిగించడం పై ఇంజినీరింగ్ అధికారులకు ఈ సమస్యలు తక్షణమే పరిష్కరించి, యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు.ఈవో ఆదేశాలు ప్రకారం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో ఈరోజు దుర్గా ఘాట్ లో పనులు కొనసాగా యి.భక్తులు కాళ్ళు కడుగుకునే నీళ్ల మళ్ళీ రేవు లోకి చేరకుండా ఏర్పాటు, మెట్ల మీద మట్టి తొలగింపు, వివిధ సూచిక బోర్డులు ఏర్పాటు, హాకర్స్ నియంత్రణ, నదిలో షాంపు, సబ్బు వాడకుండా నిరంతరం మైక్ ప్రచారం ఏర్పాటు చేయడమైనదని ఇంజినీరింగ్ అధికారులు పేర్కొన్నారు.కృష్ణానది పవిత్రత కాపాడే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, భక్తుల సౌకర్యార్థం స్నానాల రేవులో ఇంజినీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి, సమాచారం అందించాలని కార్యనిర్వాహణాధికారి శీనానాయక్ ఆదేశించారు.

## షా బుఖారి బాబా దర్గాను సందర్శించిన సేవలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యుడు



**ఇబ్రహీంపట్నం, జూన్ 6 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా మహాత్ముల వారి దర్గాను రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యుడు షేక్ అక్రమ్ శుక్రవారం సందర్శించారు. దర్గా ముజావర్లు ఇస్లాం సంప్రదాయం ప్రకారం ఆహ్వానించి సత్కరించారు. అక్రమ్ బాబా వారికి పూలు, చాదర్ ను సమర్పించారు. ప్రత్యేక దువాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో అదృష్టం చేసుకుంటే షా బుఖారి మహాత్ముల వారి సందర్శన భాగ్యం కలుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా బాబాకు కృతజ్ఞతలు తెలిపి, భవిష్యత్తులో అద్భుతమైన పాలన అందించాలని బాబాకు దువా చేయాల్సిందిగా అర్జీ పెట్టుకునేందుకు వచ్చానన్నారు. అల్లాహ్ దయ, బాబా దువా తోడుంటే అన్నింటా విజయాలే సాధిస్తామన్న నమ్మకం ఉందన్నారు.

# వర్షాకాలానికి ముందు సమగ్ర ప్రణాళికపై కమిషనర్ ధ్యానచంద్ర దిశానిర్దేశం



**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వర్షాకాలానికి ముందు సమగ్ర ప్రణాళికపై విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం ఇంజనీరింగ్ శానిటేషన్ టౌన్ ప్లానింగ్ శాఖాధిపతులు, సిబ్బంది మరియు సచివాలయం సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో వర్షం పడినప్పుడు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని శాఖధిపతులను ఆదేశించారు. నగర పరిధిలోని మూడు నియోజకవర్గాలలో సచివాలయం, వార్డ్, నియోజకవర్గ వారీగా వర్షాలు కురిసినప్పుడు ఎటువంటి సమస్యలు తలెత్తుతాయి, వాటికి మనం వెంటనే ఎలా పరిష్కరించాలి, తాత్కాలికంగా ఎటువంటి చర్యలు తీసుకోవాలి, శాశ్వత పరిష్కారానికి ఏం చేయాలి వంటి అంశాలతో పూర్తి నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి సచివాలయం పరిధిలో, ప్రమాదకరమైన గుంతలు ఎక్కడున్నాయి, ఎన్ని ఉన్నాయ్ వంటి వాటిపై పూర్తి నివేదికను సమర్పించాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు. వర్షం కురిసినప్పుడు రోడ్లపైన నీరు నిలువ ఎక్కడెక్కడ ఉంటాయో ఆ ప్రదేశాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి అక్కడ నీరు వెంటనే తీయటానికి నగరపాలక వాహనాలను కేటాయించాలని, సరిపోకపోతే అదనపు వాహనాలని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షం కురిసినప్పుడు రోడ్డులో ఉన్న గుంతల్లో నీరు చేరుకుని ప్రజలకు ప్రమాదం కలిగే అవకాశం ఉన్నందున, ప్రమాదకరమైన గుంతలు ఉన్న రోడ్లలో గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఒకవేళ చర్యలు తీసుకునే లోపు వర్షం కురిస్తే హెచ్చరిక బోర్డులను పెట్టాలని అన్నారు. నగరంలో వర్షం కురిసినప్పుడు నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలకు గల కారణం ఏంటో గుర్తించి వాటికి తాత్కాలిక పరిష్కారం ఏంటి, శాశ్వత పరిష్కారం ఏంటి వంటి అంశాలపై నివేదిక ఇవ్వాలని తద్వారా నగరంలో వర్షపు నీటి నిలువలు రోడ్డుపైన ఉండకూడదని అధికారులను ఆదేశించారు.ఒకవేళ ప్రమాదవశాత్తు వరదలు వస్తే ముంపుకు గురయ్య ప్రాంతాలను గుర్తించి, ముందస్తుగానే వారికి సమాచారాన్ని అందించి అక్కడ నుండి పునరావస కేంద్రాలకి తరలించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎక్కడెక్కడ ముంపుకు గురి అయ్యే ప్రాంతాలు ఉన్నాయని అధికారులను ప్రశ్నించగా, నియోజకవర్గాల వారిగా అధికారులు ప్రాంతాలను కమిషనర్ కి తెలియపరిచారు. దగ్గర లో ముంపుకు గురికాని పునరావస కేంద్రాలను గుర్తించి అక్కడ వారిని తరలించడానికి, పునరావాస కేంద్రాలు గుర్తించాలని అధికారులను ఆదేశించారు. వాటిపై పూర్తి నివేదికను సమర్పించాలని అన్నారు. మరోవైపు నగరంలో ఉన్న కాలువల్లో డీసిల్టింగ్ ప్రక్రియను శరవేగంగా నిర్వహించి పూర్తిస్థాయిలో డిసిల్టింగ్ జరిగేటట్టు చర్యలు తీసుకోవాలని, ఇది నిరంతర ప్రక్రియ అని, ఎప్పటికప్పుడు డీసిల్టింగ్ను చేస్తూ ఉండాలని, నగరంలో ఉన్న డ్రైన్ లలోనే కాకుండా, ఆ డ్రైన్లు కలిసే ఔట్ఫాల్ డ్రైన్ ప్రవాహం ఉన్న చివరి వరకు డీసిల్టింగ్ ప్రక్రియ జరగాలని అధికారాలను ఆదేశించారు.

# పర్యావరణ పరిరక్షకులు

పచ్చని మొక్కలు నాటుదాం!
పచ్చని మొక్కలు పెంచుదాం!
పచ్చని చెట్లను కాపాడుకుందాం!
పచ్చదనంతో పుడమికి హారాలు కడదాం!
పచ్చదనపు తివాచీపై సేదదీరుదాం!
పచ్చని మొక్కల నుండి ప్రాణం వాయువుని పొందుదాం!
పచ్చని మొక్కలనుండి ఆహారాన్ని పొందుదాం!
పచ్చని మొక్కల నుండి ఔషదాలను పొందుదాం!
పచ్చని చెట్లతో ఆరోగ్యాన్ని పొందుదాం!
పచ్చనిమొక్కలతో ఆస్థికర్తలౌదాం!





పర్యావరణాన్ని కాపాడుదాం!
పర్యావరణ పరిరక్షకులమౌదాం!!
**-కొల్లాబత్తుల సూర్య కుమార్.**
ఉపాధ్యాయుడు

## రెడ్డిగూడెం లో గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరం: నాగేశ్వరరెడ్డి



**రెడ్డిగూడెం జూన్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు మరియు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.విద్యార్థులకు, యువతకు ఎంతో ఆసక్తికరంగా, స్ఫూర్తిదాయకంగా మట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రంథాలయాలు అనేవి కేవలం పుస్తకాల నిల్వలు కాదు, అవి భావి పౌరులను రూపుదిద్దే జ్ఞాన మందిరాలు అని చిన్నపాటి గ్రామం నుంచి ప్రపంచం దాకా ప్రయాణించాలంటే చదువు, చదవడం ద్వారానే సాధ్యం. పిల్లలు వేసవి సెలవులను ఫలప్రదంగా ఉపయోగించుకొని, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి అని అన్నారు. ఈ శిబిరాల ద్వారా వచ్చే అనుభవం, కొత్త నైపుణ్యాలు జీవితాన్ని మార్చే స్థాయికి తీసుకెళ్తాయి" అన్నారు.నాగేశ్వరరెడ్డి మనసును హత్తుకునే మాటలు శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని కలిగించాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి,చాట్ల చందా మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శిబిర వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పిల్లల ప్రదర్శనలు, పోటీలు, బహుమతులతో శిబిరం హర్షాతిరేకంగా ముగిసింది.

## దివ్యాంగ బాలుడికి వీల్ చైర్ బహుకరణ



**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వించిపేట నైజాం గేటు కు చెందిన 14 ఏళ్ల దివ్యాంగ బాలుడు బొండాడ సతీష్ కు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ భవానిపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో వీల్ చైర్ ను బహుకరించారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పథకం ద్వారా వికలాంగులకు ఉపకరణాలను అందజేస్తున్నారు.పశ్చిమ నియోజకవర్గంలోని వికలాంగులను గుర్తించి వారికి పరికరాలు అందేలా ఎన్డీఏ కూటమి నేతలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నడవలేని స్థితిలో ఉన్న బాలుడికి వీల్ చైర్ అందించడంతో బాలుడి తల్లిదండ్రులు దుర్గారావు , గంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సుజనాకు కృతజ్ఞతలు తెలిపారు..

## విశ్వవిద్యాలయ ఉద్యోగాలలో రాష్ట్ర విధానాన్ని పాటించాలి-బీసీ సంఘం



**మచిలీపట్నం జూన్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**కృష్ణ విశ్వవిద్యాలయ ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ విధానాన్ని పాటించకుండా బీ.సీలకు అన్యాయం చేస్తున్నారని కృష్ణా జిల్లా బీ.సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం ఆరోపించారు. జనాభా దామాషా ప్రకారం బీ.సీలకు నూటికి 25% తో పాటు జనరల్ కోటాలో మరికొన్ని ఉద్యోగాలు రోస్టర్ విధానాన్ని అమలు పరచడం ద్వారా ఇవ్వాలన్నారు. కానీ అందుకు భిన్నంగా యూనివర్సిటీలో 110 నాన్ టీచింగ్, ఒప్పంద, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలకు గాను కేవలం 16 మంది బీ.సీ లు మాత్రమే ఉద్యోగాల్లో ఉండడం గుర్తించాలని సుబ్రమణ్యం కోరారు. చట్టబద్ధంగా బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లను అమలుపరచాలని సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. బీసీలకు చట్ట ప్రకారం రావాల్సిన రిజర్వేషన్లు తుంగలో తొక్కితే ఊరుకోమని హెచ్చరించారు. రోస్టర్ విధానాన్ని పక్కాగా అమలు పరచకపోతే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.వి. సి. సానుకూలంగా స్పందించారని సుబ్రమణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కోమటి శ్రీను, చేబోయిన కోటేశ్వరరావు, ఎం. పవన్, పెద్దిబోయిన సాంబ, ఎన్. బాలాజీ తదితర బిసి నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జూన్ 6 (వార్తప్రభ)** కృష్ణాజిల్లా మోపిదేవి మచిలీపట్నం (బందర్) బైపాస్ రోడ్డు నందు ఆటో, డీసీఎం ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ గాయపడి రోడ్డుపై పడి ఉండగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మోపిదేవి శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని తిరుగు ప్రయాణమై జగ్గయ్యపేట వస్తూ ఉండగా మార్గమధ్యలో యాక్సిడెంట్ జరిగి ఉండగా ఘటన స్థలానికి చేరుకొని ఆటో డ్రైవర్ ను దగ్గరుండి కారులో ఎక్కించి కొంత దూరం తీసుకురాగా మధ్యలో అంబులెన్స్ ఎదురవగా క్షతగాత్రుడి ని అంబులెన్స్ లోకి ఎక్కించి బందర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినది. ఈ సందర్భంగా క్షతగాత్రుడి కుటుంబ సభ్యులు ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి కృతజ్ఞతలు తెలిపారు

# చిన్నారులకు ఆరోనెలనుండే అన్న ప్రాశన మొదలెట్టాలి

**● ఆరో నెలనుండే మంచి కథలు వినిపించాలి ● వాట్సాప్ లు టి వి తెరలకు దూరంగా ఉంచాలి ● మమత చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు శ్రీదేవి**

**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిన్నారులకు ఆరో నెల ఆరోరోజు మాత్రమే అన్న ప్రాశన చెయ్యాలని .అంతకు ముందే అన్న ప్రాశన చేయకూడదని మమత చిల్డ్రన్స్ హాస్పిటల్ నిర్వాహకులు, డాక్టర్ శ్రీదేవి అన్నారు. శుక్రవారం ఉదయం తమ ఆసుపత్రిలో. బాలింతలకు చిన్నారుల పెంపకం, వారికీ అందించే ఆహారం వేళకు నిద్ర తదితర అంశాలపై ఆమె తల్లీ పిల్లల సమావేశంలో క్షుణ్ణంగా వివరించారు. ప్రతి ఏడాది ఆరో నెల ఆరో రోజు ఇండియన్ అకాడమీ ఆఫ్ పెడియాట్రిక్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా ఇండియన్ అకాడమీ ఆఫ్ పెడియాట్రిక్ ఎన్టీఆర్ జిల్లా విభాగం వారి సూచనలు మేరకు ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. ఆరో నెల ఆరో రోజు ముందే తొందరపాటుగా అన్నప్రాశన చేయొద్దని తల్లి తండ్రులు లకు డాక్టర్ శ్రీదేవి సలహా ఇచ్చారు. కూరగాయలు, పండ్లు, పప్పు ధాన్యాలు,



నవదాన్యలు, చిన్నారులకు తేలిగ్గా జీర్ణమయ్యేలా తయారు చేసి తినిపించాలన్నారు. ఆరో నెల నుండే ఇంట్లో ఆధునిక వెలుగులు విరజిమ్మీ లైట్లు నుండి వారిని కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అమ్మ వడిలో చిన్నారులకు మంచి కథలు వినిపించాలని



సూచించారు. ముక్యంగా పరివస్తు చిన్నయ సూరి రచించిన పంచతంత్రం కథలు వినిపించాలని సలహా ఇచ్చారు. రాత్రులు 7 నుండి 8 గంటలు లోపే ఇంట్లో అన్ని లైట్లు ఆపేయాలని ,టి వి, సెల్ ఫోన్ లకు చిన్నారులను దూరంగా ఉంచాలని డాక్టర్ శ్రీదేవి తెలిపారు. నేడు మనం ఉపయోగించే ఆధునిక అల్ట్రా వైలెట్ లైట్లు (అతి నీల లోహిత కిరణాలు) వల్ల మానవ జాతికి మన కంటికి కనిపించని నష్టం జరుగుతుందని అందుకే చిన్నారుల విషయంలో చాలా జాగ్రత్తలు వహించాలని ఆమె సలహా ఇచ్చారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలి

**తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు**

**టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం**




**ఇబ్రహీంపట్నం,జూన్ 06 (వార్తా ప్రభ ప్రతినిధి):**చెరుకూరి నరసింహారావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కృష్ణాజిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిశాయి. ఈ పోటీలలో ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి 62 జట్లు తలపడగా విజేతలుగా అమ్మా క్యారెట్స్, పోరంకి, రన్నర్స్ గుంటుపల్లి యూత్ సీసీ జట్లు నిలిచాయి. వీరికి బహుమతి ప్రధానం ట్రోఫీని కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కీర్తిశేషులు చెరుకూరి నరసింహయ్య ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులని ఆయన గతంలో శాసనసభ్యులు మంత్రులు దగ్గర నుండి నిధులను మంజూరు చేయించి గ్రామాభివృద్ధిలో ఎంతగానో తోడ్పడ్డారని, మౌలిక వసతుల కల్పనలో ఆయన చేసిన కృషి మరువలేనిదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సూర్యచంద్రులు ఉన్నంతకాలం నరసింహయ్య ఈ ప్రాంత ప్రజల మదిలో చిరస్థాయిగా ఉంటారని కొనియాడారు. చెరుకూరి నరసింహారావు మెమోరియల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న వారి కుమారులు చిన్న వెంకయ్య, వెంకట్రావులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ప్రతిభ కనబరిచిన క్రీడా కారులకు మెడల్స్, ప్రోత్సహక బహుమతులు అందించారు. చదవుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు గుంటుపల్లి తెలుగు యువత పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ప్రాతినిధ్యం మేరకు తిరుమలగిరి గ్రామానికి 12 శాతం హెచ్ఆర్ఏ మంజూరు

**జగ్గయ్యపేట జూన్ 6 (వార్తప్రభ)**యుటిఎఫ్ సంఘం ప్రాతినిధ్యం మేరకు జగ్గయ్యపేట పట్టణం నుండి 8 కిలోమీటర్ల పరిధిలో ఉన్న తిరుమలగిరి గ్రామానికి 12 శాతం హెచ్ఆర్ఏ మంజూరు చేస్తూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి లక్ష్మీ షా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది.జగ్గయ్యపేట పట్టణం నుండి 8 కిలోమీటర్ల పరిధిలో ఉన్న 13 గ్రామాలు జగ్గయ్యపేట, చిల్లకల్లు, ధర్మవరప్పాడు, జయంతిపురం, అగ్రహారం, బలుసుపాడు, త్రిపురవరం, సాయినగర్, షేర్ మహమ్మద్ పేట, అనుమంచిపల్లి, రామచంద్రునిపేట, దేచుపాలెం, మంగొల్లు గ్రామాలు హెచ్ఆర్ఏ కేటగిరి విషయంలో జూన్ 02-2014 నుండి మూడవ కేటగిరి నుండి రెండవ కేటగిరీలోకి మారి సదరు గ్రామాలకు అప్పటి పి.ఆర్.సి ప్రకారం 14.5పర్సెంట్ హెచ్ఆర్ఏ మరియు ప్రస్తుత పి.ఆర్.సి ప్రకారం 12 పర్సెంట్ హెచ్ఆర్ఏ అమలవుతున్న విషయం తెలిసినదే. కానీ జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి గ్రామం జగ్గయ్యపేట పట్టణం నుండి 5.6 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ కొన్ని కారణాల రిత్యా ఇప్పటివరకు ఆ గ్రామానికి 12 శాతం హెచ్ఆర్ఏ మంజూరు కాలేదు.తిరుమలగిరి గ్రామానికి 12శాతం హెచ్ఆర్ఏ మంజూరు కాని విషయాన్ని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం కృష్ణయ్య ప్రత్యేక చొరవ తీసుకొని ఈ విషయాన్ని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాసరావు, ఏ సుందరయ్య మరియు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పి మనోహర్ కుమార్ గార్ల దృష్టికి తీసుకెళ్లి వారి సలహాలు, సూచనలు తీసుకొని జగ్గయ్యపేట ఆర్ అండ్ బి అధికారుల నుండి డిస్టెన్స్ సర్టిఫికెట్, జగ్గయ్యపేట తహశీల్దార్ కార్యాలయం నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, గతంలో 13 గ్రామాలకు హెచ్ఆర్ఏ పెంపుదల చేస్తూ అప్పటి కలెక్టర్ ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్, యుటిఎఫ్ జగ్గయ్యపేట మండల శాఖ ఇచ్చిన రిక్వెస్ట్ లెటర్, యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఇచ్చిన రిక్వెస్ట్ లెటర్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఇచ్చిన రిక్వెస్ట్ లెటర్ మరియు తదితర



డాక్యుమెంట్లను సేకరించుకొని యుటిఎఫ్ సంఘం జిల్లా మరియు రాష్ట్ర బాధ్యులతో కలిసి పలుమార్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కి ప్రాతినిధ్యం చేయడం, అంతేకాకుండా విజయవాడ వెళ్ళిన ప్రతిసారి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫాలోఅప్ చేసిన కృషి ఫలితంగా తిరుమలగిరి గ్రామానికి 12 శాతం హెచ్ఆర్ఏ మంజూరు కావటం పట్ల ఎం.కృష్ణయ్య సంతోషాన్ని వ్యక్తం చేశారు. దీని ఫలితంగా ఇప్పటివరకు 10 శాతం హెచ్ఆర్ఏ తీసుకుంటున్న తిరుమలగిరి గ్రామంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు మరో 2శాతం పెరిగి ఆర్థికంగా మేలు జరుగుతుందని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి ఈ విషయాన్ని తెలియజేసి కృతజ్ఞతలు తెలియజేయగా, ఎమ్మెల్యే తాతయ్య తిరుమలగిరి గ్రామానికి 12 శాతం హెచ్ఆర్ఏ మంజూరు కావడానికి యుటిఎఫ్ సంఘం మరియు ఎం కృష్ణయ్య చేసిన కృషిని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ సభ్యులు ఎం కృష్ణయ్య, అల్లిక నరసింహారావు, పల్లవి, సుధానంద్, జివిటి రాజశేఖర్, పర్స శ్రీనివాసరావు, వెంకటరత్నం, విసీహెచ్ వెంకటేశ్వర్లు, దుర్గా ప్రసాద్, రత్న ప్రసాద్, ప్రసాద్ బాబు, పరమేశ్వరరావు, మునీర్ భాష, సాయి శ్రీనివాసరావు, సుబ్బారావు , ఎల్ ఎం డి నాయక్, బెనర్జీ, జీవి నరసింహారావు మరియు తదితరులు పాల్గొన్నారు

## మలేరియా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం సాయంత్రం ప్రధాన కార్యాలయంలో గల తన చాంబర్లో మలేరియా మాసోత్సవాలు పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం దృశ్య, నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో దోమలు ఉత్పత్తి చెందే అవకాశం ఉన్నందున, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు మలేరియా మాసోత్సవాల్లో భాగంగా ప్రజలకు పోస్టర్ల, కరపత్రాల ద్వారా ప్రతి సచివాలయంలో అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.ప్రతి ఫ్రైడే- డ్రై డే గా పాటించాలని, నీటి నిల్వలు పరిసర ప్రాంతాల్లో లేకుండా చూసుకునేటట్టు చర్యలు తీసుకుని, పూల కుండీలు, రెఫ్రిజిరేటర్ లోని నిల్వ ఉన్న నీరు, టైర్లు, కాళీ తొట్లు, రుబ్బు రోళ్ళు, పాడైపోయిన బక్కెట్లు, క్రమ తప్పకుండా ప్రతి ఫ్రైడే ఖాళీ చేసుకుని తమ వంతు బాధ్యతను ప్రజలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, బయాలజిస్ట్ సూర్యకుమార్, సానిటరీ సూపర్వైజర్లు శివరామకృష్ణ, సలీం, సోమరాజు, రమేష్ పాల్గొన్నారు.

## విజయవాడ నగరంలో బహిరంగ జంతువధ నిషేధం

**గోహత్య నిషేధం ఖచ్చితంగా అమల్లో ఉంటుంది**

**విజయవాడ నగర మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర**

**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశవ్యాప్తంగా బక్రీద్ పండుగను 07 జూన్, 2025న జరుపుకుంటారని పేర్కొనబడింది. బక్రీద్ పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో జంతువులను వధించే అవకాశం ఉన్న మాట వాస్తవం. జంతువుల పట్ల క్రూరత్వ నిరోధక (స్లాటర్ హౌస్) రూల్స్, 2001లోని రూల్ 3 ప్రకారం, చట్టం ప్రకారం అధికారం పొందిన సంబంధిత అథారిటీ ద్వారా గుర్తించబడిన లేదా లైసెన్స్ పొందిన స్లాటర్ హౌస్‌లో తప్ప, మునిసిపల్ ప్రాంతంలో ఏ వ్యక్తి ఏ జంతువును వధించకూడదని అందువల్ల శనివారం బహిరంగ జంతువధ నిషేధం అమల్లో ఉంటుందని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పండుగ వేళ పశువధ నిర్వహించుకొనుటకు నగరపాలక సంస్థ కబేళా నందు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయుటతో పాటుగా అందుకు అవసరమైన అన్ని వసతులు మరియు సౌకర్యాలు కల్పించుట జరిగిందని వివరించారు. అదే విధంగా కబేళాకు అధిక మంది కాకుండా కేవలం ఒక జీవానికి ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులు మాత్రమే అనుమతి ఇవ్వటం జరుగునని పేర్కొన్నారు. గోహత్య నిషేధ చట్టం అమలులో ఉంది. దీని ప్రకారం ఆవులను చంపడం చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. నగరంలో బీఫ్ వ్యాపారాలు విధిగా పై సూచనలు పాటిస్తూ, అధికారులతో సహకరించి ప్రభుత్వం ఇచ్చిన సూచనలకు అనుగుణంగా తమ యొక్క వ్యాపారాలు సాగించుకొనవలసినదిగా కమిషనర్ తెలియజేసారు.

## జర్నలిస్టును దుర్భాషలాడిన టిడిపి నాయకుడి పై చర్యలు తీసుకోండి

**ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్**

**నెల్లూరు జిల్లా అధ్యక్షుడు మన్నేపల్లి సురేష్**



**చేజర్ల జూన్ 06 (వార్తాప్రభ)** పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా గురువారం వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల అధికారులు పాల్గొన్నారు.విధి నిర్వహణలో భాగంగా చేజర్ల మండలం టివి5 జర్నలిస్టు షేక్ సుల్తాన్ వీడియో కవరేజ్ కొరకు అధికారులను టిడిపి పార్టీ నాయకులను న్యూస్ కవరేజ్ చేయడం జరిగింది.అయితే స్థానిక ఆదురుపల్లి టిడిపి నాయకుడు చీర్ల వెంకట్వర్లు జర్నలిస్టు సుల్తాన్ పై అసభ్య పదజాలంతో దూషించాడు. అహంకారపూరితంగా మాట్లాడాడు అని స్థానిక పోలీస్ స్టేషన్లో చీర్ల వెంకటేశ్వర్లు పై జర్నలిస్టు సుల్తాన్ ఫిర్యాదు చేయడం జరిగినది.అతనిపై చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి సురేష్ మండల జర్నలిస్టులతో కలిసి స్థానిక ఎస్ఐ ను కలిసి జరిగిన తీరును వివరించడం జరిగినది.జర్నలిస్టుకు న్యాయం జరగని పక్షంలో జిల్లా మరియు రాష్ట్ర జర్నలిస్టు సంఘాలతో కలిసి జిల్లా ఎస్పీకు ఫిర్యాదు చేస్తామని జర్నలిస్టు సంఘాలు నాయకులు తెలిపారు.

## కైకలూరు పంచాయతీలో జరిగిన అవినీతి పై చర్యలు తీసుకోండి.



**కైకలూరు జూన్ 6 (వార్తా ప్రభ)** కైకలూరు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి సొమ్ము పై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్న పాలకవర్గం, కైకలూరు గ్రామ పంచాయతీలో ఎనిమిదో వార్డు సభ్యుడు మేడూరి నాంచారయ్య తదితర పాలకవర్గ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ చేసిన జిల్లా పంచాయతీ అధికారులు కైకలూరు గ్రామపంచాయతీలో 8 కోట్ల పైచిలుకు అవినీతి జరిగినట్టు నిర్ధారించినట్టుకైకలూరు పాలకవర్గ సభ్యులు శుక్రవారం కైకలూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు గ్రామపంచాయతీలలో ఇంత మేర ఎక్కడా అవినీతి జరిగి ఉండలేదని వారు అన్నారు. అవినీతి జరిగిన ఎనిమిది కోట్ల రూపాయలు రికవరీ చేసి పంచాయతీకి జమ చేసేలాగా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కైకలూరు గ్రామపంచాయతీలో అవినీతి నేటికీ ఆగలేదని ప్రస్తుత కార్యదర్శి అవినీతి హెచ్ మీరిందని అన్నారు. అక్రమ కట్టడాల నిర్మాణంలో భారీ స్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికుల జీతాల చెల్లింపు సత్వరం చేయాలని లేనియెడల పాలకవర్గ సభ్యులందరూ పారిశుధ్య కార్మికుల జీతాల చెల్లింపు కోసం ఆమరణ నిరాహార దీక్ష కూడా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కెవిఎన్ఎం నాయుడు మంచి కంటి శ్రీనివాసరావు బిరుదు గడ్డ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ భక్త ప్రవర్త ఆంజనేయ స్వామి కళ్యాణం

**కంకిపాడు, జూన్ 6 ( వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని గ్రామ శివారు ప్రాంతమైన మదాసు వారి పాలెంలో శ్రీ భక్త ప్రవర్త ఆంజనేయ స్వామి, సువర్చలాదేవి కళ్యాణ మహోత్సవం గురువారం రాత్రి వైభవంగా జరిగింది. దీనులో భాగంగా ప్రధాన అర్చకులు దంపతుల చేత కళ్యాణం చేయించారు. శుక్రవారం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గం ఎమ్మెల్యే తనయుడు బోడె వెంకట్ రామ్, టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, టిడిపి నాయకులు చిట్టూరి నాగేశ్వరరావు, పులి శ్రీను, కొండ నాగేశ్వరరావు, శ్యామ్, జయ, చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించారు.



## అవార్డు గ్రహీత ఇంటికొచ్చి మరీ సత్కరించటం ఎక్సరే సంస్థ ప్రత్యేకత,

**తెదేపా సీనియర్ నాయకుడు గుర్రం కొండకు దక్కిన అరుదైన గౌరవం**



**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏ వ్యక్తి ఐనా తాను స్వీకరించాల్సిన అవార్డు అనివార్య కారణాల వల్ల సకాలంలో అందుకోలేక పోయినా ఆ వ్యక్తి జీవితాంతం గర్వంగా చెప్పుకునే విధంగా ఇంటికే స్వయంగా వచ్చి అవార్డు గ్రహీతను సత్కరించటంలో “”ఎక్సరే”” తన ప్రత్యక్షతను చాటుకోవడమా నిజంగా చెప్పుకోదగ్గ అంశమే.....అలాంటి అరుదైన గౌరవం సీనియర్ తెదేపా నాయకులు గుర్రం కొండాకు దక్కింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు జయంతోత్సవాలు సందర్భంగాఎక్స్ రే సంస్థ ద్వారా గత నెల 31 తారీఖున సిద్దార్థ ఆడిటోరియంలో నిర్వహించిన ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి సమాజానికి సేవలు అందించిన కొంత మందిని సేవా కార్యక్రమాలు చేసినటువంటి గొప్ప వ్యక్తిని ఎన్టీఆర్ ఎక్సలెన్సీ అవార్డు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేశారు. ఆ కోవలో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46 వ,డివిజన్ పరిధిలోని గుర్రం వెంకటేస్వరరరావు(కొండ) ఎన్నిక చేయడం జరిగింది. కానీ వారు కొన్ని కారణాలవల్ల ఆ అవార్డులు అందించే సమయంలో రాలేదు. అలాంటి వారిని ప్రత్యేకంగా గుర్తు పెట్టుకుని వారికి ఎక్సరే ప్రతినిధులు వారి నివాసానికి వచ్చి శనివారం ఎన్టీఆర్ అవార్డ్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సరే సంస్థ ప్రతినిధులు కొల్లూరి, కనకవల్లి,పాండు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన ప్రముఖ పీఠాధిపతి విశ్వ వల్లభ తీర్థ స్వామీజీ

**- స్వామీజీచే నవగ్రహ, రాశి, నక్షత్ర వనాల ప్రారంభం**



**తిరుపతి: జూన్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**గొప్ప ఆధ్యాత్మిక, సామాజిక ప్రాముఖ్యత కలిగిన కర్ణాటకలోని ఉడిపి అష్ట మఠాలలో ఒకటైన సోదే వాదిరాజ మఠం 36వ పీఠాధిపతి శ్రీ విశ్వ వల్లభ తీర్థ స్వామీజీ శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. తన శిష్య బృందంతో పాటు విచ్చేసిన స్వామీజీకి స్థానిక బిజినెస్ సెంటర్ వద్ద శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, ఉపాధి, పచ్చదనం, పర్యావరణ హిత కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీసిటీ పరిశ్రమల సీఈఓలు, నివాసితుల సమావేశంలో పాల్గొన్న స్వామీజీ, శ్రీసిటీ విశేష అభివృద్ధికి ఎండీ రవీంద్ర సన్నారెడ్డి కృషికి దైవానుగ్రహం



కూడా తోడుగా నిలిచింద న్నారు. శ్రీసిటీ పేరులోనే దైవ బలం అంతర్లీనమై ఉందన్నారు. ప్రజల ప్రశాంత జీవనానికి ఆధ్యాత్మికత తప్పక ఒక భాగం కావాలని పిలుపునిచ్చారు. శ్రీసిటీ మరింత ఉన్నతిని సాధించాలని దీవిస్తూ, సమావేశంలో పాల్గొన్న వారందరికీ ఆశీస్సులు అందచేశారు. అనంతరం ఆయన శ్రీసిటీలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి చేరుకొని, ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నవగ్రహ, రాశి, నక్షత్ర వనాలను ప్రారంభించారు. ఏకాదశి రోజున స్వామీజీ రాక శ్రీసిటీకి దక్కిన అరుదైన గౌరవం, అదృష్టంగా డా. రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు. శ్రీసిటీ ప్రారంభం నుంచే పలు సందర్భాల్లో పలువురు ఆధ్యాత్మిక గురువులు ఇక్కడకు వచ్చారని గుర్తుచేసిన ఆయన, విశ్వ వల్లభ తీర్థ స్వామీజీ రాకతో ఈ ప్రాంతం మరింత ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరుసటి రోజే స్వామీజీచే నక్షత్ర, రాశి, నవగ్రహ వనాలు ప్రారంభించబడడం ప్రత్యేకం అని పేర్కొంటూ, ఇది ఆధ్యాత్మిక స్పృహ ద్వారా ప్రకృతిని పరిరక్షించడంలో తమ నిబద్ధతను బలోపేతం చేస్తుందన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు దర్శనం, ఆశీస్సులు లభించడం తమకు దక్కిన గొప్ప వరంగా వ్యాఖ్యానించిన పలువురు, ఈ అరుదైన అవకాశాన్ని అందించిన శ్రీసిటీ ఎండీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రబోధ గీతి మాల

శాంతంతో చేసే
పనులన్నీ సఫలము
చేకూర్చును విజయము
పంచునోయి మోదము
కోపంతో చేసే
ఏవైనా విఫలము
నొచ్చుకొనును హృదయము
ఇవ్వవు సత్ఫలితము
ప్రణాళిక అవసరము
లేక కకావికలము
పరిపూర్ణత రాదు
ప్రయోజనమే లేదు
మాట్లాడే ముందుర
యోచించు కాసింత
ఆపదలో ఉంటే



ఇవ్వాలి చేయూత
గద్వాలసోమన్న
సెల్:9866414580

# వైజయంతి సిల్క్స్ షోరూం శుభారంభం



**శేరిలింగంపల్లి,జూన్ 6 (వార్తాప్రభ):** చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన వైజయంతి సిల్క్స్ షో రూమ్ ను మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వైజయంతి సిల్క్స్ షోరూము ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.కస్టమర్లు దేవుళ్ల తో సమానము కావున నాణ్యత పాటిస్తూ వినియోగదారులకు మంచి సేవలు అందిస్తూ వారి మనసును చూరగొన్నలని,వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు నడుచుకోవాలని వారి మన్ననలు పొందలని,వ్యాపారంలో మరింత విస్తరించి దినదినాభివృద్ధి చెందలని పీఏసి చైర్మన్ గాంధీ నిర్వాహకులకు తెలియచేశారు.సామాన్య ప్రజలకు సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావడం, కస్టమర్ల అభిరుచికనుగుణంగా , మార్కెట్ పోటీతత్వంలో సరికొత్త రకాల చీరల తో అందుబాటులో కి రావడం గొప్ప శుభపరిణామం అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,సందీప్ రెడ్డి,నరేందర్ బల్లా మరియు తదితరులు పాల్గొన్నారు.



# కారు ఆటో ఢీ ఒకరు మృతి

**పెనుగంచిప్రోలు, జూన్ 6( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం లోని నవాబుపేట క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం ఆటోను కారు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే ఆటో డ్రైవర్ మృతి చెందారు.క్షతగాత్రులను నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతి చెందిన ఆటో డ్రైవర్ మంగళగిరి కి చెందిన షేక్ జాని (55)గా పోలీసులు గుర్తించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెనుగంచిప్రోలు ఎస్.ఐ. అర్జున్ తెలిపారు.

# పదవ తరగతి పరీక్షల వెరిఫికేషన్ లో అన్ని తప్పులే

**హనుమాన్ జంక్షన్,జూన్6(వార్తాప్రభ)** వాణి హై స్కూల్ విద్యార్థినులు అయిన గుత్తా శ్రావ్య శ్రీ, సోషల్ సబ్జెక్టులో 97/100 వచ్చినాయి.అమరావతి దివ్య, అన్ని సబ్జెక్టులలో 90 పైన వచ్చి మాథ్స్ ( 24/100 మార్క్స్) లో ఫెయిల్ అవ్వడం జరిగిందిదిమ్మిటి జయశ్రీ అన్ని సబ్జెక్టులు పాస్ అయ్యి సోషల్ (27/100 మార్క్స్) లో ఫెయిల్ అవ్వటం జరిగింది వీరు ముగ్గురూ రీవెరిఫికేషన్ కు ధరఖాస్తు చేసుకోగా ఇటీవలే ఫలితాలు విడుదలయ్యాయి. వారిలో ఏ దివ్య కు మ్యాథ్స్ లో ఇంతకుముందు 24/100 మార్కులు రాగా, రీవెరిఫికేషన్ తరువాత 93/100 మార్కులు తో పాసై టోటల్ 547/600 మార్క్స్ రావడం జరిగింది . డి జయశ్రీ అనే విద్యార్థినికి సోషల్ లో 29 మార్కులతో ఫెయిల్ అని రాగా ఇప్పుడు 35 మార్క్స్ తో పాస్ కావడం జరిగింది జీ..శ్రావ్యశ్రీ అనే విద్యార్థినికి సోషల్ మార్క్స్ 97/100 నుంచి 99/100 కి పెరగడం జరిగింది. కాగా ఆ రెండు మార్కుల విలువ ఎంత%శీ%టె మండల,నియోజకవర్గ పరిధిలో ప్రధమ స్థానం లో నిలిచేంతగావిద్యార్థిని టోటల్ మార్క్స్ ఇంతకుముందు 589 కాగా ఇప్పుడది 591 గా మారింది. రీవెరిఫికేషన్ కు ముందు వాణి స్కూల్ మండల స్థాయిలో 590 ఎస్.కె జలీల మార్కులతో ప్రథమ స్థానం లో నిలవగా, రీవెరిఫికేషన్ తర్వాత 591 మార్కులతో జి శ్రావ్య ఇంకా ముందుకు వెళ్లడం ఇక్కడ గమనార్హం.

# షైనింగ్ స్టార్స్ అవార్డు కు ఎంపికైన త్రివిధ పాఠశాల విద్యార్థులు





**నూజివీడు: జూన్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడానికి అందిస్తున్న ప్రతిష్టాత్మకమైన "షైనింగ్ స్టార్స్" అవార్డుకు నూజివీడు త్రివిధ పాఠశాలకు చెందిన ఇద్దరు పదవ విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన బోనాల చరితశ్రీ ఎంపిక కాగా, ఆమె తండ్రి రాఘవేంద్ర రావు ప్రైవేటు అధ్యాపకుడు,తల్లి ప్రైవేటు ఉద్యోగి. చరితశ్రీ తాను సివిల్ సర్వీసుకు ఎంపిక కావడమే తన లక్ష్యం అని తెలిపింది. మరో విద్యార్థి కె. సాయి ఋత్విక్, తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు తల్లి ప్రైవేటు ఉపాధ్యాయురాలు కాగా తన లక్ష్యం సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కావడమే అని తెలిపారు. షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, యాజమాన్యం, ఉపాధ్యాయులు, పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

# మామిడి రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలి.

**ఆగిరిపల్లి, జూన్ 06,(వార్త ప్రభ )** ఆగిరిపల్లి మండలంలో తోతాపురి పండిస్తున్న మామిడి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా కిలోకి కనీసమద్దతు ధర రూ. 12లు కల్పించాలని సిపిఎం పార్టీ, రైతు సంఘం, పలు ప్రజాసంఘాలు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మామిడి రైతులకు మద్దతు ధర ఇవ్వాలని, రైతులను దోపిడీ చేస్తున్న దళారీలను ఆరికట్టాలని వారు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చాకిరి శివనాగరాజు మాట్లాడుతూ ఆగిరిపల్లి మండలంలో తోతాపురి మామిడి కోనుగోలు చేయు మధ్య దళారులు సిండికేట్ అయ్యి కిలో రూ.5లకు మించి కోనడం లేదని, రైతులకు ఆ ధర కనీసం కోత కూలీ ఖర్చులు కూడా రావడం లేదని ఆరుగాలం శ్రమించిన రైతు కష్టం దోపిడీకి గురైవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఉద్యానశాఖాధికారులు ఇంత జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించటం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికై సంబంధిత అధికారులు స్పందించి మామిడి రైతులకు కనీసమద్దతు ధర కల్పించటంతో పాటు దళారుల దోపిడిని ఆరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ముత్యాల నరేష్, వ్యవసాయ కార్మిక సంఘ మండల కార్యదర్శి సత్తు కోటేశ్వరరావు, మామిడి రైతులు గుండుబోగుల వెంకట రమేష్, ఉలాస కోటేశ్వరరావు,యాదల ఆంజనేయులు,కందుల గోపిలు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డ్స్ కు లుంబిని విద్యార్థులు ఎంపిక




**చేజర్ల జూన్ 6 (వార్తాప్రభ)** పదవ తరగతి పరీక్షలు మండలం వారీగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షైనింగ్ స్టార్ అవార్డ్స్ ప్రకటించడం జరిగినది.అందులో చేజర్ల మండలం లోని విద్యాలయం విద్యార్థుల కు ఏడు మంది ఎస్.కె అఫ్రీన్ తాజ్ యు అనూష ఎం.లహరి వెంకట సాయి చరణ్ రెడ్డి నిఖిత సాయి రోహిత విద్యా స్వరూపిణిలకు ఈ అవార్డ్స్ ప్రధానం చేయనున్నారు.ఈనెల 9వ తేదీన జరిగే ఈ అవార్డ్స్ ప్రధానోత్సవంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డ్స్ ని తీసుకుంటారు. చేజర్ల మండలం లుంబిని విద్యాలయంకు మండల ప్రజలు తల్లిదండ్రులు అందరూ పాఠశాల కరస్పాండెంట్ బి.రమేష్ కి పాఠశాల యాజమాన్యం రామయ్యకు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేయడం జరిగినది.

# అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి కళ్యాణ వెంకటేశ్వర స్వామి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు

- ఘనంగా 108 శత ఘటాభిషేకం
- వేలాది మంది భక్తులతో కిటకిటలాడిన దేవాలయం



**మల్కాజ్ గిరి జూన్ 6 (వార్తాప్రభ ప్రతినిధి):** అత్యంత వైభవోపేతంగా శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత నాలుగు రోజులుగా తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శ్రీ బాలాజీ టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బ్రహ్మోత్సవాల ముగింపు రోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. తృతీయ వార్షికోత్సవ వేడుకలు శ్రీ బాలాజీ టెంపుల్ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో స్థానాచార్యులు ధరూరి మురళీదరా చార్యులు, ప్రధాన అర్చకులు శ్రీహరా చార్యులు చేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు వేదమంత్రాలు, ప్రత్యేక పూజలతో ఉత్సవ వేడుకలు భక్తులను మహిమరపించేలా నిర్వహించారు..మొదటి రోజు విశ్వక్సెన ఆరాధన, వాసుదేవ పుణ్య హవాచనం అంకురార్పణ, గరుడ ఆదివాసము, తీర్థ ప్రసాద లతో ఉత్సవ వేడుకలు మొదలయ్యాయి. రెండవ



రోజు అఖండ దీపారాధన, యాగ శాల ప్రవేశం, ద్వార తోరణం, చతుష్టానార్చన, మూర్తి కుంభ ఆరాధన, అగ్ని ప్రతిష్ట,మూల మంత్ర హావనం, సకల కార్యసిద్ధి కొరకు విశ్వక్సేన, తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు మొదలయ్యాయి. నిత్యం వేలాది మంది భక్తులు దేవుని తీర్థప్రసాదాలు అందుకుని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా శ్రీదేవి భూదేవి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం 6 గంటల నుంచి నిత్య సేవా కాలం, ద్వారా తోరణ ధ్వజ కుంభ ఆరాధన, మూల మంత్ర హవనం, ఆదిత్య హృదయ హవనం, భక్తుల ఆయురారోగ్యాలు బాగుండేందుకు మన్యుసూక్త హవనం, యాగశాల బలిహరణం, మహా పూర్ణాహుతి, 108 కలషాలతో స్వామివారికి శత ఘటాభిషేకం లతో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వేడుకలు ముగిసాయని ఆలయ కమిటీ పేర్కొన్నది. గత నాలుగు రోజులుగా నిత్యం అన్నదానం,ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు జరిగాయి. నిత్యం హెూమలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది.దాదాపు పదివేల మంది భక్తులు స్వామివారిని గత నాలుగు రోజుల నుంచి దర్శించుకున్నారు. శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం తృతీయ ఉత్సవ వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్ గుబ్బ మహేష్, అధ్యక్షులు ఇల్లందుల సంతోష్, ప్రధాన కార్యదర్శి యం సాని శ్రీనివాస్, ప్రాజెక్టు చైర్మన్ గుంత సాంబమూర్తి, కోశాధికారి అత్తిలి ప్రవీణ్, వైస్ చైర్మన్ తుమ్మనపల్లి జగదీశ్వర్ ల ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవ ముగింపు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని వేలాది మంది భక్తులు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులను పొందారు. నిత్యం కళ్యాణ వెంకటేశ్వర స్వామి వేద పండితులతో పూజలు అందుకుంటూ స్థానిక ప్రజలకు ఆశీస్సులు అందిస్తూ సైనిక్పురి వినోబా నగర్ లో ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిత్యం భక్తులతో కిటకిట లాడుతుంది.

## లక్ష రూపాయల ఎల్ ఓ సి పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సోదరుడు శ్రీరాం సాయిప్రసాద్.



**పెనుగంచిప్రోలు జూన్ 6 (వార్తప్రభ)** మండలం, సుబ్బాయిగూడెం గ్రామానికి చెందిన బెజవాడ రాములమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడానికి సరిపడ డబ్బులు లేనందున విషయాన్ని ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులకు చెప్పగా వారి ద్వారా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సిఫార్సు లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయగా ఈరోజు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన లక్ష రూపాయల ఎల్ ఓ సి పత్రాన్ని ఎమ్మెల్యే నివాసంలో వారి సోదరులు శ్రీరాం సాయి ప్రసాద్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి కృతజ్ఞతలు తెలిపారు.

# కర్రసాము భారతీయ సాంస్కృతిక యుద్ధ కళ- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జూన్ 6 (వార్తప్రభ)** కర్రసాము భారతీయ సాంస్కృతిక యుద్ధ కళ అని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో బైపాస్ రోడ్డులో బుద్ధుని విగ్రహం వద్ద ధ్యాన్చంద్ అకాడమీ వారి ఆధ్వర్యంలో కోచ్ మన్నెం నరేష్ మే నెల 1 వ తేదీ నుంచి జూన్ నెల వరకు ధ్యాన్చంద్ కర్రసాము శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి విద్యార్థులకు సమ్మర్ కోచింగ్ కర్రసాము ను నేర్పించారు. శుక్రవారం కి కర్రసాము శిక్షణ పూర్తి అవడంతో వారికి సర్టిఫికెట్స్ బహుమతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని విద్యార్థులు చేసిన కర్రసామును వీక్షించిన అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ ను అందజేశారు, అనంతరం కరసాము నేర్పించిన నరేష్ ను శాలువాతో సత్కరించి, అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ.కర్రసాము భారతీయ సాంస్కృతిక యుద్ధ కళ అని, దీనిని నేర్చుకుంటే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారు అని అన్నారు. కర్రసాము వస్తే ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవచ్చని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలకు ఈ యుద్ధకళ చాలా అవసరమని అన్నారు. వారిని వారు ప్రొటెక్ట్ చేసుకోవటమే కాకుండా ఇతరులను కూడా కాపాడుగలుగుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అన్నెపాగ ప్రపుల్ల శ్రీకాంత్, కోచ్ మన్నెం నరేష్, అత్తులూరి వెంకటేశ్వర రావు,అత్తులూరి శ్రీనివాసరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# బుడమేరు వరద నివారణ పనులను వేగవంతం చేయండి

- అధికారులూ నిరంతరం పర్యవేక్షించండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఇబ్రహీంపట్నం, జూన్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):** గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, వర్షాకాలం నేపథ్యంలో బుడమేరు వరద శాశ్వత నివారణకు సంబంధించి చేపట్టిన ఫ్లడ్ డ్యామేజ్ రెస్టోరేషన్ (ఎఫ్‌డీఆర్), ఇతర పనులను యుద్ధప్రాతిపదికన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ జి.కొండూరు మండలం వెలగలేరు వద్ద రెగ్యులేటరీ, బుడమేరు దానికి సంబంధించిన పులివాగు, బుడమేరు డైవర్షన్ ఛానల్ ప్రాంతంలో అధికారులతో కలిసి పర్యటించారు. ఇప్పటికే చేపట్టిన పనులు, వాటిలో పురోగతి, ఇంకా అవసరమైన సమయంతో పాటు క్యాచ్ మెంట్ ఏరియా, గండ్లు పడిన ప్రాంతాలు తదితరాలకు సంబంధించి మ్యాపులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. బుడమేరు వరదలకు శాశ్వత పరిష్కారంగా ఏజెన్సీ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించి, వీలైనంత త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశాలిచ్చారు. రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అదనపు మెషినరీ, సిబ్బందిని సమకూర్చుకోవాలని ఆదేశించారు. రోజువారీ వర్క్ షెడ్యూల్ ప్రకారం పనుల పూర్తికి కృషిచేయాలని, నిరంతరం పనుల పరోగతిని సమీక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఇరిగేషన్ ఎస్ఈ ఆర్.మోహన్‌రావు, విజయవాడ స్పెషల్ డివిజన్ ఈఈ పి.గంగయ్య తదితరులుపాల్గొన్నారు.

# పారుడు చెత్త వేశాడు.. డీఎల్ పీవో వెనక్కి పంపారు



**ఇబ్రహీంపట్నం, జూన్ 6(వార్తా ప్రభ ప్రతినిధి):** జాతీయ రహదారి పక్కన చెత్త వేస్తున్న ఓ వ్యక్తిని విజయవాడ డివిజనల్ పంచాయతీ అధికారి జి. ఎల్.ఎన్.రాఘవన్ అడ్డుకున్నారు. ఈ సంఘటన మండల పరిధిలోని తుమ్మలపాలెం వద్ద గురువారం రాత్రి జరిగింది. సేకరించిన సమాచారం ప్రకారం ఇబ్రహీంపట్నం ఫెర్రీకి చెందిన కె.రాము తన ఇంటిలోనే వ్యర్థాలు, చెత్తను రిక్షాలో తుమ్మలపాలెం తీసుకొచ్చి జాతీయ రహదారి పక్కన పడేస్తున్నాడు. అదే సమయంలో రోడ్డు మార్గాన విజయవాడ వెళుతున్న డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్ గమనించి కారు ఆపారు. చెత్త పడేస్తున్న రాముతో తిరిగి ఆ చెత్తను తీయించి రిక్షాలో వేసి వెనక్కి పంపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయొద్దని, చెత్త కుండీలను వినియోగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని డీఎల్పీవో సూచించారు.

# గర్భిణులు, బాలింతల కోసం కిల్కారి సేవలు




**ఇబ్రహీంపట్నం,జూన్ 6(వార్తా ప్రభ ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతల కోసం కిల్కారి ప్రోగ్రామ్ ను ప్రవేశపెట్టిందని ఆ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు, యూపీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ తెలిపారు. కొండపల్లి శ్రామిక నగర్ (కొత్త గేటు) యూపీహెచ్ సీలో కిల్కారి ప్రోగ్రామ్ పై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కిల్కారి కాల్ సర్వీస్ పై ఆశాలు, పీహెచ్ సీ సిబ్బందికి అవగాహన కల్పించారు. కిల్కారి కాల్ ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్య సమాచారం అందించబడుతుందన్నారు. గర్భిణి 4వ నెల మొదలుకొని పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు గర్భిణులు, బాలింతల మొబైల్స్ కు ఈ కిల్కారి వాయిస్ కాల్స్ వస్తాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 01244451660 ను గర్భిణులు, బాలింతలు వారి మొబైల్ లో సేవ్ చేసుకుంటే కాల్ వచ్చినప్పుడు లిఫ్ట్ చేసి పూర్తి సమాచారాన్ని వినగలుగుతారని చెప్పారు. ఒకవేళ మళ్లీ తిరిగి ఆ సమాచారాన్ని వినాలంటే 14423 టోల్ ఫ్రీ నెంబర్ కు చేసి వినవచ్చున్నారు. ఈ కిల్కారి సేవలను గర్భిణులు, బాలింతలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కిల్కారి పీవో మౌనిక, ఆశాలు, పీహెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు.

## 2,69,202 రూపాయల ఎల్ ఓ సి పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన శ్రీరాం ధనుంజయ్ (చిన్నబాబు)



**వత్సవాయి జూన్ 6 (వార్తప్రభ)** మండలం, పెంటేలవారిగూడెం నకు చెందిన మండి వెంకటరత్నం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వారు కడు పేదవారు కావడంతో చికిత్సకు సరిపడా డబ్బులు లేకపోవడంతో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పెంటేల శ్రీనివాసరావు కి విషయాన్ని తెలుపగా వారు తక్షణమే శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా శాసనసభ్యుల వారి సిఫార్సులేటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 2,69,202 రూపాయల ఎల్ ఓ సి పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సోదరులు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం ధనుంజయ్ (చిన్నబాబు) చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గడ్డం హుస్సేన్ (ఏసుబాబు), తెలుగుదేశం పార్టీ నాయకులు పెంటేల శ్రీనివాసరావు,బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం కు వాటర్ కూలర్ బహుకరణ..



**పెనుగంచిప్రోలు,జూన్ 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో కొలువై ఉన్న శ్రీ తిరుపతమ్మ ఆలయం కు పెనుగంచిప్రోలు మండలం మరియు గ్రామ వాస్తవ్యులు విష్ణు హార్డ్వేర్ అండ్ మర్చంట్స్ షాపు ఓనర్ మోహన్ లాల్ శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం కు వాటర్ కూలర్ బహుకరణ గా ఆలయ కార్య నిర్వహణ అధికారి మరియు డిప్యూటీ కమిషనర్ బి హెచ్ వి ఎస్ ఎన్ కిషోర్ కుమార్ కు అందజేశారు. వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, అర్చకులు, వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేశారు..

## అమ్మ వారి ప్రచార రధాన్ని భక్తులు తిలకించేలా ఆలయం వద్ద ఏర్పాటు చేయాలి



**పెనుగంచిప్రోలు, జూన్ 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయా ప్రచార రథాన్ని భక్తులు తిలకించేలా ఆలయం వద్ద శుక్రవారం ,ఆదివారం రోజుల్లో నిలిపి ఉంచేలా ఏర్పాట్లు చేయాలనిభక్తులుకోరుకుంటున్నారు.హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ చరిత్ర తెలుగు ఉభయ రాష్ట్రంలో నలుమూలలా తెలిసేలా ప్రచారం నిర్వహించేందుకు దాతలు సహకారంతో లక్షల రూపాయలు వ్యయంతో ప్రచార రథాన్ని కొనుగోలు చేశారు.కానీ ఆ ధ్యేయం నెరవేరకుండానే అమ్మవారి సత్రాలు వద్ద సంవత్సరాలు తరబడి నిలిపి ఉంచారు. ఎప్పుడో మూడు నెలలకో ఆరు నెలలకో ఒకసారి గ్రామాల్లో శాంతి కళ్యాణం పేరుతో వాడుకలోకి తీసుకురావడం తప్ప మిగతా రోజుల్లో షెడ్డుకే పరిమితం అవుతుంది. దీంతో వాహనం ఇంజన్ తో పాటు బాడీ కూడా మరమ్మ తులకు గురవుతుంది. ఇప్పటికైనా అధికారులు ప్రచార రథాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని, అమ్మవారిని దర్శించుకునేం దుకు ఎక్కువ మంది భక్తులు వచ్చే శుక్రవారం, ఆదివారం రోజులలో ఆలయం ముందు నిలిపి భక్తులు తిలకించేలా చర్యలుతీసుకోవాలని, అలాగే ప్రచార రథం పైన ఉన్న శ్రీ గోపయ్య స్వామి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి విగ్రహ నమూనాలకు మరియు గోమాత నమూ నాలుకు వేసిన రంగులు సరిచేయాలని వారు కోరుకుంటున్నారు.

## అంగన్వాడీ కేంద్రం 8 లో కిషోరీ వికాసం కార్యక్రమం



**పెనుగంచిప్రోలు, జూన్ 6 (వార్తాప్రభ) :** చిల్లకల్లు ప్రాజెక్టు ఐ సి డి ఎస్ సి డి పి ఓ లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు శుక్రవారం పెనుగంచి ప్రోలు అంగన్వాడి కేంద్రం- 8 మరియు అనిగండ్లపాడు అంగన్వాడి కేంద్రం -5 నందు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో కిషోరీ వికాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా కిశోర బాలికలకు వ్యాయామం క్రీడలు మరియు ఆటలు గురించి వివరించి వారితో వ్యాయామం మరియు యోగా చేయించడం జరిగింది. వ్యాయామం మరియు యోగా చేయటం వలన అనారోగ్యాన్ని తరిమి కొట్టొచ్చు అని, వ్యాధి నిరోధక శక్తిని పొందవచ్చు మరియు రక్తప్రసరణ వేగంగా జరుగుతుందని, ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని సూపర్వైజర్ ఉషారాణి కిశోర బాలికలకు వివరించారు.ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలు,ఎమ్మెస్కేలు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా సంతాన వేణుగోపాల స్వామి దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవం





**తిరుపతి,జూన్ 6 (వార్తాప్రభ) :** మంగళగిరి నియోజకవర్గంలో తాడేపల్లి పరిధిలోని మహానాడు సచివాలయం రోడ్ లో నూతనంగా నిర్మించిన సంతాన వేణుగోపాల స్వామి ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. స్వామివారికి జప తర్పణములు ఆదివాస హొమాలు ,కళ్యాణ హొమాలు, యంత్ర ప్రతిష్ట , కుంభాభిషేకం శాంతి కళ్యాణం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ దేవాలయానికి స్థానిక "శాసనసభ్యులు మంత్రివర్యులు నారా లోకేష్ గారి ఐదు లక్షల రూపాయలు కట్టడానికి డొనేషన్" ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు ఎప్పుడూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో సంతోషంగా ఉందన్నారు ప్రతిష్ట కార్యక్రమంలో శివ స్వామి వేదమంత్రాలు నడుమ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట ఘనంగా జరిగాయి .అనంతరం వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాడి బోయిన భాస్కర్ , భారతీయ యాదవ సంఘం అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు అనంతరం రాత్రి 7 గంటలకి గ్రామోత్సవం జరిగింది .స్థానిక ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ దేవాలయ కమిటీ అభివృద్ధికి సహకరించిన అలాగే కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# లక్ష్యాలకు అనుగుణంగా కాలువల్లో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే రాము

- విన్నకోట గ్రామంలోని పోల్ రాజ్ మేజర్ డ్రైన్లో పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలోని డ్రైన్లు, ఇరిగేషన్ కాలువల్లో అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని, రైతులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని, ఒక్క ఎకరాను కూడా ముంపు బారిన పడనివ్వమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామంలోని పోల్ రాజ్ మేజర్ డ్రైన్ లో రూ.20 లక్షలతో పూడిక తీత పనులను రైతాంగంతో కలిసి.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము, స్వయంగా ప్రోక్లెన్ నడుపుతూ కాలువలో పూడిక తొలగించారు. డ్రైనేజీకు 15 ఏళ్లుగా పూడిక తీయకపోవడంతో, భారీ వర్షాలు వరదలు వచ్చిన సమయంలో ఎంతో నష్టపోయామని స్థానిక రైతులు ఎమ్మెల్యే రాము వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వ అసమర్ధ పాలనతో రైతాంగ వ్యవస్థ సర్వనాశనమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గుడివాడలో ఇరిగేషన్ కాలువలు, డ్రైనేజీల నిర్వహణ లేకపోవడంతో అవి దారుణ స్థితికి చేరుకొని, రైతాంగాన్ని నష్టాల పాలు చేశాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో లక్ష్యాలు నిర్దేశించుకుని రైతాంగానికి మంచి జరిగేలా కాలువలు, డ్రైన్లలో చేపట్టిన అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. నిధులు సద్వినియోగం అయ్యేలా నీటి సంఘాలు రైతుల భాగస్వామ్యంతో చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ శాఖ డీ.ఈ గణపతి, ఏ.ఈ కుమార్, కూటమి నాయకులు పామర్తి సత్తిబాబు పామర్తి గోపాలకృష్ణ, కాగిత విజయ సారథి, పామర్తి అనిల్, పండే శ్రీను, చేకూరు జగన్ మోహన్ రావు, గరికపాటి రాంబాబు, గరికిపాటి వెంకటేశ్వరరావు, పెన్నేరు రమేష్ బాబు, పేర్ని జగన్, డి.సి చైర్మన్ పాలేటి ఆంజనేయులు, అడుసుమిల్లి రాము, నందం సుధాకర్, బోడి వెంకటేశ్వరావు, ఏరికపాటి శ్రీనివాసరావు, తుమ్మలచర్ల లక్ష్మనరావు, బీవీ కిషోర్, కొనపురెడ్డి నాగరాజు, కనపర్తి తరుణ్, బండి శ్రీకాంత్, పెనుమాలా కాంతారావు, పేర్ని బాబురావు, పేర్ని మురళి, పేర్ని వెంకటేష్ రావు, పెద్ద సంఖ్యలో రైతులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరాలు..





**గుడివాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** వేసవి శిక్షణా తరగతులలో భాగంగా గుడివాడ మండలం చౌటపల్లి శాఖా గ్రంథాలయం నందు ముగింపు రోజున విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలు ప్రథమ బహుమతి వి. బ్లెస్సి (8వ తరగతి), ద్వితీయ బహుమతి బి వెన్నెల (9వ తరగతి), తృతీయ బహుమతి ఎన్ రమ్య (8వ తరగతి) మరియు కన్సోలేషన్ ఎన్. సుప్రవీణ్ (10వ తరగతి) లకు గ్రామ పెద్దలు అట్లూరి నాగేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా బహుమతుల ప్రధా నం గావించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థినీ, విద్యార్థులు మరియు గ్రంథాలయ నిర్వహకులు జి. రత్న చంద్ర అలాగే సిబ్బంది నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

**శాఖా గ్రంథాలయం రాజేంద్రనగర్ నందు.. :** శాఖా గ్రంథాలయం రాజేంద్రనగర్ నందు సమ్మర్ క్యాంప్ ముగింపు సభ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోన .రామారావు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఎంప్లాయ్ గుర్రం వెంకటేశ్వరరావు, తిరుమల రావు లు పాల్గొన్నారు. వివిధ కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి విద్యార్థులందరూ గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని, వారి యొక్క అమూల్యమైన సందేశాలను విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి. శాంతి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

# ఆశాజ్యోతి హోమ్ లో హెచ్‌సీఎల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సముద్రాల రమణ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్, జూన్ 6 (వార్తాప్రభ) :** ప్రపంచ ఐటీ రంగంలో పేరుపొందిన సంస్థ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ లో వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న సముద్రాల వెంకట రమణ తన జన్మదినాన్ని ఈసారి అందరి హృదయాలను స్పృశించేలా, మానవతా మూల్యాలతో నిండి ఉన్న ప్రత్యేక సందర్భంగా మార్చారు. విశ్వహిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ, ప్రముఖ పారిశ్రామిక వేత్త పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ గారి సూచనలతో ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా వచ్చి, హనుమాన్ జంక్షన్ లోని "ఆశాజ్యోతి హ్యాండిక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ" లోని అనాథ పిల్లలు, ప్రత్యేక శారీరక, మానసిక అవసరాలున్న పిల్లల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకొన్నారు. పిల్లల అమాయకపు నవ్వులు, అంతకుమించిన నిష్కల్మష ఆనంద కేరింతల మధ్య సాగిన ఈ వేడుకలు అందరి హృదయాలనూ హత్తుకున్నాయి.

**నూతన వస్త్రాలు కేక్ కట్ ప్రేమతో పంచుకున్న ఆనందం:** ఈ సందర్భంగా హెూమ్ లోని ప్రతి చిన్నారికి నూతన వస్త్రాలను బహుకరించి, పిల్లల మధ్య కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఆడంబరాలు లేకుండా, పూర్తిగా మానవతా హృదయంతో నిండిన ఈ వేడుకలు రమణ మహత్తర వ్యక్తిత్వాన్ని, సమాజపట్ల ఉన్న ప్రేమను, బాధ్యతను ప్రతిబింబించాయి.

**రూ. 10 లక్షల విరాళం - సేవా సంకల్పానికి నిదర్శనం..** హెూమ్ నిర్వాహకుల సేవా తపనను అభినందిస్తూ రూ. 10 లక్షల విరాళాన్ని అందజేశారు రమణ . భవిష్యత్‌లో కూడా నా సహకారం నిరంతరంగా ఉంటుందంటూ సేవాపథానికై తన అంకితభావాన్ని తెలియజేశారు. ఆశాజ్యోతి సెక్రటరీ మాధవీలత మాట్లాడుతూ, ఇంత పెద్ద స్థాయిలో ఉన్న మహనీయుడు మా హెూమ్‌కు రావడం, మానవతా దృక్పథం, అత్యున్నత మానవతా విలువలతో అమాయక, అభాగ్య చిన్నారుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం మాకు అపూర్వ గౌరవం" అని తెలిపారు.

**మెడికల్ క్యాంప్ ప్రారంభం సేవా విస్తరణకు శ్రీకారం:** ఈ సందర్భంగా ఏలూరు ఆశ్రం మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన రమణ ,ఇలాంటి పిల్లలకు తరచూ ఆరోగ్యపరిశీలనలు జరగాలి అంటూ మెడికల్ టీమ్ సేవలను అభినందించారు. వెంట తన కుమార్తె భాను రేఖ, మనుమరాళ్ళతో కలిసి రమణ హెూమ్ లోని పిల్లలకు భోజనాలు వడ్డిస్తూ, వారిలోనూ సేవా తత్వాన్ని నాటే ప్రయత్నం చేశారు. అనంతరం గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అతిథుల సందర్శన అభినందనల వెల్లువ:** ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ రమణ సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. సముద్రాల వెంకట రమణ కుటుంబసభ్యులకు చెందిన శ్రీకర హాస్పిటల్స్ కూడా ఈ సేవా కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఆదర్శనీయమన్నారు. ఆయన సూచనల మేరకే రమణ ఈ హెూమ్‌ను సందర్శించడం విశేషం. అతిథి వెంకట రమణని పుట్టగుంట సతీష్, ఆశాజ్యోతి యాజమాన్యం జన్మదిన శుభాకాంక్షలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ కామినేని అచ్యుత్ బాబు, నందిగం స్వామి, మరీదు వెంకట స్వామి పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి గుడివాడ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడిగా "అడబాల" నియామకం

- అప్పారావు అభినందించిన వైసీపీ నాయకులు..
- మాజీమంత్రి కొడాలి నాని నాయకత్వంలో ఐక్యంగా ముందుకు సాగుతాం..



**గుడివాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** వైఎస్ఆర్సిపి గుడివాడ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడిగా సీనియర్ వైసీపీ నాయకులు అడబాల అప్పారావు నియమితులయ్యారు. అధ్యక్షుడిగా నియమితులైన అప్పారావును భాస్కర్ థియేటర్ వద్ద గల ఆయన కార్యాలయంలో వైసీపీ నేతలు ఘనంగా సత్కరించారు. పార్టీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు పాలేటి చంటి, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మట్టా జాన్ విక్టర్, మహమ్మద్ ఖాసిం అబు పలువురు నాయకులు, శాలువాలు పూలమాలలతో అప్పారావును సత్కరించారు. అనంతరం జరిగిన అభినందన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి కొడాలి నాని నాయకత్వంలో వైసిపి నేతగా ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూనే, లయన్స్ క్లబ్ లాంటి సేవా సంస్థల్లో చురుగ్గా పాల్గొనే అప్పారావు మున్సిపల్ వింగ్ అధ్యక్షుడిగా నియమితులు కావడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. అందరం కలిసి కొడాలి నాని నాయకత్వంలో ముందుకు సాగు తామని, తమ మధ్య ఉన్న చిన్నపాటి విభేదాలను సరిచేసుకొని పార్టీ శ్రేణులుగా అండగా ఉంటూ, ప్రజా ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తామని పార్టీ నేతలు పేర్కొన్నారు. కీలకమైన మున్సిపల్ వింగ్ అధ్యక్షుడిగా తనను నియమించిన కొడాలి నానికి అప్పారావు ధన్యవాదాలు తెలియచేశారు. పార్టీ పెద్దలు సలహాలు సూచనలతో ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసిపి నాయకులు తోట శివాజీ, చింతల భాస్కరరావు మూడెడ్ల ఉమా, పోలాసి వాసు, సింహాద్రి రాంబాబు, అగస్త్య రాజు కృష్ణమోహన్, వెంపల అప్పారావు, గంటా సురేష్, బోండాల శీను, రమీజా, కొత్తూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు డైరెక్టర్ గొరిపర్తిని సత్కరించిన యాదవ సంఘం నాయకులు



**గుడివాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** శుక్రవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం కార్యాలయంలో అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవులకు సముచిత స్థానం కల్పిస్తూ రాజకీయ పరంగా అండగా నిలబడుతూ అనేక రంగాలకు సంబంధించి పదవులు ఇస్తూ యాదవుల అభివృద్ధి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుకుంటూ అలాగే గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. యాదవ సంఘం తరపున తమ్ముడు గొరిపర్తి వెంకట నాగ సుబ్బారావు గుడివాడ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. వారు ఇంకా అనేకమైన మంచి పదవులను ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో పల్లపోతు వెంకట నాగబాబు, కేసంశెట్టి అజయ్ కుమార్, పుట్టి సీతారామరాజు, జాజుల తాతారావు, జాజుల మునీంద్ర, కైలే రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సహచరుడిగా ఉంటూ మంచి చేయడం లోనే సంతోషం : ఎమ్మెల్యే రాము

- ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో ప్రజా దర్బార్.. అర్జీలను అందించేందుకు పోటెత్తిన ప్రజానీకం.. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే..





**గుడివాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** ప్రజలతో కలిసి ఉంటూ వారి సహచరుడిగా సమస్యల పరిష్కరించడంలోనే నాకు సంతోషం ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడివాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన పెద్ద సంఖ్యలో ప్రజానీకం తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాముకు అందించారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము పలు సమస్యల తక్షణ పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్లు చేసి చర్యలు తీసుకున్నారు. ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తనను కలిసిన వారికి అయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజల మధ్య ఉంటూ సమస్యలు తెలుసుకునేందుకే తాను ద్విచక్ర వాహనంపై పర్యటిస్తున్నానే తప్ప ఇతర కారణాలేం లేవని పేర్కొన్నారు. నన్ను నమ్మి అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేలా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. అర్జీలను అందించిన ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్థికపరమైన అంశాలు తప్ప అత్యధిక శాతం సమస్యలను రోజుల వ్యవధిలోనే పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలియజేశారు. ప్రజా శ్రేయస్సే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవములు



**గుడివాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవములు ది. 06.06.25 నుండి ది. 11.06.25 వరకు నిర్వహించు సందర్భంగా శుక్రవారం ఉదయం అర్చక స్వామి వేదాంతం అప్పలచార్యులు ఆధ్వర్యంలో శ్రీ స్వామివారిని అమ్మవార్లను పెండ్లి కుమారుని పెండ్లి కుమార్తెను గా చేయుట జరిగింది. అదేవిధంగా సాయంత్రం 06:30 నిమిషాలకు విశ్వక్షనారాధన, పుణ్యాహవాచనం రక్షాబంధన, దీక్ష దారుణ, మృత్యుం గ్రహణ, వైనితేయ సయ్యది వాసనం వంటి కార్యక్రమంలో నిర్వహించబడునని సదరు కార్యక్రమంలో గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంత భక్తులు ప్రజలు పాల్గొని శ్రీ స్వామివారి కృపా కటాక్షములు పొందగలరని ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల వేణుగోపాలరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు లింగం శివరామ ప్రసాద్ (చిట్టిబాబు) మరియు చందు శ్రీనివాస్ లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోగ నిరోధకశక్తి తో ఆరోగ్యం మెరుగు - సూపర్‌వైజర్ నసీరున్నీసా



**గుడివాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ లోని శ్రీదేవి నగర్ -అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరి వికాసం సమ్మర్ శిక్షణా తరగతులలో భాగంగా శుక్రవారం శారీరక వ్యాయామం, క్రీడలు మరియు ఆటల ప్రాముఖ్యత గురించి సూపర్‌వైజర్ ఏడీ నసీరున్నీసా మాట్లాడుతూ ఇవన్ని శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై చాలా ముఖ్యమైన చూపుతాయనీ శారీరక వ్యాయామం ద్వారా మన శరీరం ఆరోగ్యంగా ఉంటూ రోగ నిరోధకశక్తి పెరుగుతుందని గుండెజబ్బులు, డయాబెటిస్ మరియు కొన్ని రకాల క్యాన్సర్ల నుండి ప్రమాదం తగ్గుతుంది అలాగే నిద్రను మెరుగుపరుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగ న్‌వాడీ కార్యకర్తలు ఎస్. జయప్రద, ఎం. కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అమర రాజా లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**తిరుపతి,జూన్ 6 (వార్తాప్రభ) :** అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ కార్యనిర్వాహక అధికారి శ్రీ సి. నరసింహులు నాయుడు గారి నాయకత్వంలో మరియు స్థిరత్వం పట్ల ఉన్న నిబద్ధతలో భాగంగా, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంస్థలో ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా, ఆపరేషన్లు ఇండస్ట్రీస్ బ్యాటరీస్ డివిజన్ హెడ్ శ్రీ ఎం. శ్రీనివాసరావు గారు మరియు ఆటోమేటివ్ బ్యాటరీస్ డివిజన్ హెడ్ . మునీశ్వర నాయుడు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, పర్యావరణాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ "ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించండి" అని పేర్కొంటూ, ప్రతి ఉద్యోగి తమ రోజువారీ జీవితంలో పర్యావరణ హితమైన అలవాట్లను పాటించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, సురక్షితమైన ప్రత్యామ్నాయాలను అవలంబించి, వలయాకార ఆర్థిక విధానాలను పాటించడం ద్వారా భవిష్య తరాల కోసం ఆరోగ్యవంతమైన, స్థిరమైన భూమిని నిర్మించాలనే సంకల్పాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా, హెల్త్ అండ్ సేఫ్టీ హెడ్ డాక్టర్ సదాశివన్ సురేష్ కుమార్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ కాలుష్యం వల్ల ఏర్పడుతున్న తీవ్రమైన ప్రభావాలను వివరించారు. ఏకవినియోగ ప్లాస్టిక్ వినియోగం కారణంగా సముద్ర జీవులు, అడవి జంతువులు మరియు మానవ ఆరోగ్యం ప్రమాదంలో పడుతున్నాయని చెప్పారు. పచ్చదనం కోసం చేపట్టిన ఓ అర్థవంతమైన కార్యక్రమంగా, కారఖానా ప్రాంగణాల్లోని తిరుపతి జిల్లా, కారకంబాడి మరియు చిత్తూరు జిల్లా, నునెగుండ్లపల్లిలో ఉన్న రెండు యూనిట్లలో మొత్తం 500కి పైగా మొక్కలను విభాగాధిపతులు మరియు ఉద్యోగులు కలిసి నాటారు. కార్యక్రమం అనంతరం పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయడం ద్వారా అమరరాజా సంస్థ పర్యావరణ సంరక్షణ, స్థిరత్వం మరియు శుభ్రమైన భవిష్యత్తు పట్ల తమ నిబద్ధతను మరోసారి వ్యక్తీకరించింది.

# ఎల్.ఎం.ఆర్ ఆసుపత్రిలో ఫిజియో తెరఫీ విభాగం ప్రారంభం

**జి.కొండూరు,జూన్ 6 (వార్తాప్రభ) :** స్థానిక ఎల్.ఎం.ఆర్ ఆసుపత్రిలో ఫిజియో తెరఫీ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు.డా.పొలుదాసు సరళ గౌడ్, BPT (బ్యాచిలర్ ఆఫ్ ఫిజియో థెరపీ) ఉదయం 10.00 గం నుంచి సాయంత్రం 5 గం వరకు ప్రతి రోజు ఆసుపత్రి మొదటి అంతస్తులో అందుబాటులో ఉంటారు. బెడ్ మీద ఉండి ఆసుపత్రి కి అసలు రాలేని,కదల లేని రోగులకు రిక్వెస్ట్ మీద ఇంటివద్దనే సేవలు అందించనున్నట్లు డాక్టర్ సరళ గౌడ్ తెలిపారు.ఈ అవకాశాన్ని జి.కొండూరు,మైలవరం,ఇబ్రహీంపట్నం, కంచికచర్ల,వీరులపాడు మండలాల ప్రజలు, సమీప తెలంగాణా ఎర్రుపాలెం మండల వాసులు సద్వినియోగం చేసుకోగలరని ఆమె కోరారు.

**ఫిజియో తెరఫీ ద్వారా లభించే సేవలు:** అన్ని రకాల మెడ నొప్పులు,జాయింట్ నొప్పులు,స్పాండ్లిటీస్,డిస్క్ సమస్యలు, సయాటికా,మూతి వంకర,కండరాల నొప్పి, రుమాటోయిడ్ ఆర్థరైటిస్,కప్పింగ్ తెరఫీ,డ్రై నీడిలింగ్,ఎలక్ట్రో తెరఫీ,లో బ్యాక్ పెయిన్ మేనేజ్మెంట్,అల్ట్రా సౌండ్ తెరఫీ,మసిల్ సిమ్యులేషన్,క్రియో తెరపీ అండ్ టెన్స్ అలాగే ఐ ఎఫ్ టి సేవలు అత్యాధునిక ఎక్విప్మెంట్ ద్వారా అతి తక్కువ ధరలతో సేవలు అందించడం జరుగుతుందని డాక్టర్ సరళ గౌడ్ వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం శాగం జమిలి రెడ్డి(బి.టెక్) మేనేజింగ్ డైరెక్టర్,ఎల్.ఎం.ఆర్ ఆసుపత్రి,గుడి సెంటర్,జి.కొండూరు, ఎన్టీఆర్ జిల్లా ఫోన్(9440336015 & 0866 2802243) సంప్రదించాలన్నారు.




# భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణం అందించడమే లక్ష్యం





**తిరుపతి,జూన్ 6 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబు నాయుడు పిలుపు మేరకు ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం, మొక్కలు నాటడం వలన వాతావరణంలో ఉష్ణోగ్రతలను పెంచే కార్బన్ డై ఆక్సైడ్ తగ్గిపోతుందని, తద్వారా భూమి చల్లబడు తుందనే అభిప్రాయం ఉంది. జీవుల మనుగడకు అవసరమైన ఆక్సిజన్, ఆహారాన్ని మొక్కలు అందిస్తున్నాయి. భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణం అందించాలని, రాష్ట్రంలో వాయు కాలుష్యాన్ని తగ్గించాలని లక్ష్యంతో జరుగుతున్న మొక్కలు నాటే కార్యక్రమం. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య విద్యార్థులు, అధికారులందరూ భాగస్వాములు కావాలని పర్యావరణ పరిరక్షణ కోసం, మొక్కలు నాటడం జరుగుతుందని కళాశాల అధ్యక్షులు డాక్టర్ జి.రవి ప్రభు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి ఎస్ ఎన్ మూర్తి, డాక్టర్ రోజారమణి, డాక్టర్ రవి ప్రకాష్, నేషనల్ మెడికో ఆర్గనైజేషన్, కోఆర్డినేటర్ డాక్టర్ రవీంద్ర, ఎన్ ఎం ఓ, యూజీ, పీజీ వైద్య విద్యార్థులు, కళాశాల వైద్య సిబ్బంది, మరియు పి ఆర్ ఓ వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే పై బస్సు ప్రమాదం

- కాలువ పైకి దూసుకెళ్లిన ప్రైవేటు బస్సు...
- ప్రయాణికులు క్షేమం... స్వల్ప గాయాలు...




**పెనుగంచిప్రోలు,జూన్ 6 (వార్తాప్రభ) :** హైదరాబాదు విజయవాడ జాతీయ రహదారిపై పెనుగంచిప్రోలు మండలం లోని ముళ్ల పాడు అడ్డ రోడ్డు సమీపంలో అదుపుతప్పిన ప్రైవేటు బస్సు రహదారి పక్కన ఉన్న సైడ్ కాలువలోకి దూసుకు వెళ్ళింది. 40 మంది ప్రయాణికులతో హైదరాబాదు నుండి విజయవాడ వస్తున్న బస్సు రహదారి కి ఆనుకుని ఉన్న కాలువలకి దూసుకు వెళ్లడంతో ప్రమాదం జరిగింది. అయితే కాలువ లోతు తక్కువ ఉండడం, ఎటువంటి నీటి ప్రవాహం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ఈ ప్రమాదంలో కొందరు ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా చికిత్స కోసం వారిని దగ్గరలో ఉన్న నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాల పై దర్యాప్తు చేస్తున్నారు.

# పల్లెపాలెం అంగన్వాడి 2 కేంద్రంలో కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్....



**కృత్తివెన్ను,జూన్ 6 (వార్తాప్రభ) :** కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ మే 2 తారీకు నుంచి జూన్ 10వ తారీఖు వరకు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం నాడు కృత్తివెన్ను మండలం పల్లెపాలెం 2 అంగన్వాడి సెంటర్ నందు ఈ సమ్మర్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. 11వ శిక్షణ కార్యక్రమంలో భాగంగా శారీరక వ్యాయామం, క్రీడలు మరియు ఆటల ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సి డి పి ఓ సముద్ర వేణి మాట్లాడుతూ, శారీరక వ్యాయామం మరియు ఆటల యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి రాఘవమ్మ మాట్లాడుతూ జంక్ ఫుడ్ వాడకాల వలన కలిగే ఆరోగ్య సమస్యల గురించి సవివరంగా వివరించి వాటిని తగ్గించాలని సూచించారు. ఇంట్లో వండిన ఆహార పదార్థాలను తినడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు కలగకుండా ఉంటాయని, అలాగే నైతిక విలువల గురించి కిషోరి బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కె విజయలక్ష్మి, ఏ ఎన్ ఎం సత్యవతి, ఆశా వర్కర్లు దుర్గ భవాని, అంగన్వాడీ కార్యకర్తలు ఏ.కమల,ఆర్.సరోజినీదేవి, ఎం.మహాలక్ష్మి, రామ సీత మరియు కిషోరి బాలికలు,బాలింతలు, పిల్లల తల్లులు,పాల్గొన్నారు...

# సంక్రాంతికి" క్రాంతి" లేదు దీపావళికి "కాంతి" లేదు - జమ్మలమడక నాగమణి




**కాకినాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా పేద ప్రజలకు ఏ లబ్ధి చేకూరకపోవడంతో రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం ద్వారా చీడ పట్టిందని ప్రజలు భావిస్తున్నారని వైసిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి అన్నారు.గత ఏడాదిగా ప్రజలు ఏ మేలూ జరగక నిరుత్సాహంతో ఉంటే రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి జేబులు నింపుకున్న కూటమి నాయకులు సంక్రాంతి, దీపావళి జరుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు.ప్రజలకు ఇవ్వాల్సిన సంక్షేమఫలాలు అందించక పేదలు అవస్థలు పడుతుంటే పెత్తందారులు సంబరాలు జరుపుకుంటున్నారని ఆమె విమర్శించారు.గత వైసీపీ ప్రభుత్వం ప్రతి ఏటా జనవరి నెలలో 15 వేల రూపాయలు ప్రతి తల్లి ఖాతాలోను జమ చేసేవారని దానితో సంక్రాంతి పండుగ ఇంటిల్లపాది సంతోషంగా జరుపుకునే వారని ఈ సంవత్సరం పేదల జీవితాలలో సంక్రాంతి కి "క్రాంతి"లేదు దీపావళి కి "కాంతి" లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది కాలంలో పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందించక పోగా ఏం చేశారని ఈ సంక్రాంతి ,దీపావళి సంబరాలు అని ఆమె ప్రశ్నించారు. నాయకులు గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజల్లో ఎటువంటి ఉత్సాహం కనిపించలేదని ఆమె అన్నారు. పీడ విరగడయిందంటూ నాయకులు సొంత డప్పు కొట్టుకుంటుంటే ప్రజలు రాష్ట్రానికి చీడ పట్టిందని భావిస్తున్నారని ఆమె అన్నారు.రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుచేసి పైశాచిక ఆనందం పొందడం మాని ఇచ్చిన హామీలను అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని ఇప్పటికే ప్రజలు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నమ్మి మోసపోయి ఏడాది కాలంగా ఎంతో నష్టపోయారని ప్రభుత్వం ఈ ఏడాది నష్టపోయిన లబ్ధిని కూడా కలిపి ఇచ్చి తన చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని అప్పుడే పేద ప్రజల జీవితాలతో నిజమైన సంక్రాంతి,దీపావళి ని ఈ ప్రభుత్వం తెచ్చినట్టని పేద ప్రజల జీవితాలలో వెలుగును నింపడం అంటే టపాసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదని ఆమె అన్నారు.

# పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో యోగా



**అమలాపురం,జూన్ 6 (వార్తాప్రభ) :** జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం అమలాపురంలోని గడియార స్థంభం వద్ద పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అనేక శ్వాస నియంత్రణ (ప్రాణాయామ) పద్ధతులు,సులభమైన యోగా ఆసనాలను పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా.వెంకట రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జె డి మాట్లాడుతూ యోగా మన శరీరానికి ఆరోగ్యాన్ని, మనస్సుకు ప్రశాంతతను అందించే గొప్ప సంపదన్నారు. యోగా ద్వారా ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రతి వ్యక్తి కూడా రోజూ కనీసం 30 నిమిషాల పాటు యోగా చేసి జీవనశైలిలో భాగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.యోగా సాధన వల్ల ఒత్తిడి తగ్గిపోతుందని, ఉద్యోగులు మెరుగైన పనితీరు చూపగలరని జేడీ వ్యాఖ్యానించారు.ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉండాలి అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం ద్వారా యోగ పై అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ రాణి సంయుక్త,మున్సిపల్ ఉద్యోగులు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది,బ్రహ్మ కుమారీస్ తదితరులు పాల్గొన్నారు.

# చల్లపల్లి రాజా తనయులు, మాజీ ఎంపీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహద్దూర్ కన్నుమూత.





**చల్లపల్లి: అవనిగడ్డ,జూన్ 6 (వార్తాప్రభ) :** చల్లపల్లి రాజా కుమారులు, మచిలీపట్నం పార్లమెంట్ మాజీ సభ్యులు శ్రీమంతు రాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహద్దూర్(86) కన్నుమూశారు. కోయంబత్తూరులోని స్వగృహంలో శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. భౌతిక కాయాన్ని చల్లపల్లి రాజా వారి కోటకు ప్రజల సందర్శనార్థం తీసుకురానున్నట్లు ఎస్టేట్ వర్గాలు తెలిపాయి. చల్లపల్లి రాజా కళాశాలకు అంకినీడు ప్రసాద్ కరస్పాండెంట్ గా ఉన్నారు.

**ఆదివారం శివగంగలో అంత్యక్రియలు..** దివంగత నేత, జమీందారీ వారసులు శ్రీమంతు రాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ భౌతికకాయానికి అంత్యక్రియలు ఆదివారం శివగంగలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కోయంబత్తూరు నుంచీ భౌతికకాయాన్ని శనివారం ఉదయం హైదరాబాద్ కు అక్కడ నుంచీ రోడ్డు మార్గంలో మధ్యాహ్నం సమయానికి చల్లపల్లి రాజా హైస్కూలుకు తీసుకువస్తారు. ప్రజల సందర్శనార్థం హైస్కూలులో ఉంచి రాత్రికి శివగంగ తీసుకువెళ్తారు. ఆదివారం ఉదయం శివగంగలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సంతాపం..** చల్లపల్లి రాజా శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహుద్దూర్ తనయుడు, మచిలీపట్నం లోక్ సభ నియోజకవర్గ మాజీ ఎంపీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ మృతి పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. జమిందారు వ్యవస్థలోనూ, ప్రజాస్వామ్య వ్యవస్థలోనూ ప్రజలకు సేవ చేసిన ఘన చరిత్ర చల్లపల్లి జమిందారు వంశీయుల స్వంతమన్నారు. చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల అనువంశిక ధర్మకర్తలుగా ఈ ప్రాంతంలోని మోపిదేవి, శ్రీకాకుళం, పెద్దకళ్లేపల్లి, యార్లగడ్డ, శివగంగలోని ప్రముఖ ప్రాచీన దేవాలయాల అభివృద్ధి, నిర్వహణలో చల్లపల్లి పూర్వపు జమిందారు శ్రీమంతు రాజా యార్లగడ్డ శివ రామప్రసాద్ బహుద్దూర్ బాటలో అంకినీడు ప్రసాద్, వారి సోదరులు విశేష కృషి చేశారన్నారు. చల్లపల్లిలో శ్రీమంతు రాజా యార్లగడ్డ శివ రామప్రసాద్ బహుద్దూర్ స్థాపించిన ఎస్.ఆర్.వై.ఎస్.పీ హైస్కూల్ ద్వారా వేలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అంకినీడు ప్రసాద్ మృతి చల్లపల్లి ప్రాంతానికి తీరనిలోటు అన్నారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.

# గ్రంథాలయాలు సమాజ అభివృద్ధికి మూల స్తంభాలు..

- గత 40 రోజులుగా నిర్వహించబడుతున్న వేసవి విజ్ఞాన తరగతుల ముగింపు సమావేశంలో వక్తల పిలుపు.





**విజయవాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** చిత్తరంజన్ గ్రేడ్ -2శాఖ గ్రంథాలయం లో గత 40 రోజులుగా నిర్వహించబడుచున్న వేసవి విజ్ఞాన తరగతుల ముగింపు సభ బహుమతి ప్రధానోత్సవ సభకు ముఖ్యఅతిథిగా శారద కాలేజ్ ప్రిన్సిపల్ లుక్కా శ్రీధర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ లైబ్రరీలు అంటే కేవలం పుస్తకాల గదులు మాత్రమే కావు. అవి జ్ఞానానికి ద్వారాలు, సమాజ అభివృద్ధికి మూలస్తంభాలు. చరిత్రలో ఎన్నో మహానుభావులు తమ విజ్ఞానాన్ని లైబ్రరీల్లో చదివిన పుస్తకాల ద్వారానే పొందారన్నారు. రిసోర్స్ పర్సన్స్ వరుసగా రిటైర్డ్ లెక్చరర్ బి సావిత్రి మాట్లాడుతూ లైబ్రరీలు సామాజిక స్థితిగతులకి అతీతంగా అందరికి జ్ఞానం అందించే వేదిక అని, ఇది సమానత్వానికి నిలయంగా మారుతుంది అని తెలియచేశారు. రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ టి సాయి సుబ్బన్న మాట్లాడుతూ లైబ్రరీ వాతావరణం చదివేందుకు అనుకూలంగా ఉంటుంది. ఇది పఠనంపై ఆసక్తిని పెంచుతుంది. చదివే అలవాటు విద్య, వ్యక్తిత్వ వికాసానికి సహాయపడుతుంది. రిటైర్డ్ రైల్వే ఆఫీస్ చీఫ్ సూపర్నెంట్ కె శేష బాల మాట్లాడుతూ గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిల్వ స్థలాలు కాదు, ప్రతి గ్రామంలోనూ, పట్టణంలోనూ గ్రంథాలయాలు ఉండాలన్నారు. చదువు, విజ్ఞానం, సంస్కృతి పరిరక్షణకు ఇవి ఎంతో అవసరం అని అన్నారు. ప్రభాస్ కాలేజ్ లెక్చరర్ ఈవి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాలు అక్షరాస్యతను పెంపొందించడానికి సహాయపడతాయినీ పిల్లలు, పెద్దలు మరియు కుటుంబాలకు అక్షరాస్యత నైపుణ్యాలను మెరుగుపరచడానికి మరియు జీవితాంతం నేర్చుకోవడానికి ప్రోత్సహిస్తాయి అన్నారు. రిటైర్డ్ ఉద్యోగి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జ్ఞాన సముపార్జనకు కేంద్రం గ్రంథాలయాలన్నారు. అనేక రకాల పుస్తకాలు, మ్యాగజైన్లు, పత్రికలు, విజ్ఞానకోశాలు, ఆడియో-విజువల్ సాధనాలతో సమృద్ధిగా ఉంటాయన్నారు. ఇది విద్యార్థులు, పరిశోధకులు, పాఠకులకు వారి విషయ జ్ఞానాన్ని పెంచేందుకు సహాయపడుతుందనీ, గ్రంథాలయ అధికారి పి సంపత్ కుమార్ మాట్లాడుతూ విజ్ఞాన మనోవికాసానికి గ్రంథాలయాలు జ్ఞాన నేత్రాలుగా దోహదపడుతున్నయని అన్నారు. ఒక పుస్తకం, ఒక కలం మరియు ఒక గురువు మొత్తం ప్రపంచాన్నే మార్చగలరన్నారు. ఈ ప్రపంచంలో ఎన్ని వందల ఉద్యోగాలు ఉన్న వారందరినీ తయారు చేసే ఉద్యోగం మాత్రం గ్రంథాలయాలది, ఉపాధ్యాయులదే అన్నారు. అంతే కాకుండా గ్రంథాలయంలో, తరగతి గదిలో తలరాతను మార్చేటి గురువులారా అంటూ 40 రోజులుగా వేసవి విజ్ఞాన తరగతులలో విద్యార్థులకు వివిధ అంశాలలో శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ పాటలు పాడి వినిపించారు.వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థుల బహుమతులు నిమిత్తం స్టాండర్డ్ పుస్తకాలు అందజేసిన రిటైర్డ్ ఓ. ఎన్.జి.సి జనరల్ మేనేజర్ తలారి వేణుగోపాల్ గకి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేశారు. గత 40 రోజులుగా జరుగుచున్న విజ్ఞాన తరగతులలో పాల్గొని స్పోకెన్ ఇంగ్లీష్, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, అను అంశముల పై క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం, మరియు తెలుగు పద్యాలు శ్లోకాలు దేశభక్తి గీతాలు మ్యాథమెటిక్స్ ట్రిక్స్ పుస్తక పఠనం, నీతి కథలు మ్యాథమెటిక్స్ ట్రిక్స్, తెలుగు డిక్టేషన్ ,పుస్తక సమీక్షలు జనరల్ నాలెడ్జ్, డాన్స్ తదితర అంశాలలో 3వ, తరగతి నుం డి ఇంటర్మీడియట్ వరకు శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రతి అంశంలో నూ పోటీలు నిర్వహించి బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు హాజరైన ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేయడమైనది. 40 రోజులు పాటు విద్యార్థులకు వివిధ అంశాల్లో శిక్షణ అందించిన రిసోర్స్ పర్సన్స్ అందరికి గ్రంథాలయ అధికారి చిరు సన్మానం చేసి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, శారదా కాలేజీ స్టాప్, డ్రాయింగ్ టీచర్ ఎండి అమీనా విద్యార్థులు,పేరెంట్స్, తదితరులు హాజరు కావడమైనది.తదుపరి విద్యార్థులకు స్నాక్స్ అందజేయడమైనది. గ్రంథాలయ అధికారి వందన సమర్పణతో సభ ముగిసినది.

# ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు కు అభినందనలు తెలిపిన 'ఆళ్ళ'



**హనుమాన్ జంక్షన్,జూన్ 6 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు - ఆప్కాబ్ చైర్మన్ గా ఉంగుటూరు మాజీ శాసన సభ్యులు ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు నేడు పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. అనంతరం ఈ రోజు ఉదయం గన్నవరం ఏబీ కన్వెన్షన్ లో జరిగిన అభినందన సభ లో నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్, సాగు నీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు గన్ని వీరాంజనేయులు ను శాలువ తో ఘనంగా సత్కరించి పూల బొకే అందచేయడం జరిగింది. అనంతరం ఇదే విషయమై ఈరోజు సాయంత్రం రంగన్నగూడెం నుండి ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి 13 జిల్లాల పరిధిలో 56,000 కోట్ల టర్నోవర్ కలిగి అతి పెద్ద రైతుల సంస్థ గా ఉన్న అప్కాబ్ కు నూతన చైర్మన్ గా గన్ని వీరాంజనేయులు ను నియమించడం సహకార రంగంలో రైతులకు ఎంతో ఉపయోగం అన్నారు.

# డిటీ పాలెం టీం పై చిట్టి పాలెం టీం విజయం



**పెడన,జూన్ 6 (వార్తాప్రభ) :** పెడన పట్టణం లోని బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో గత నెల రోజుల నుండి జరుగుతున్న క్రికెట్ పోటీలలో దక్షిణ తెలుగు పాలెం టీం పై చిట్టి పాలెం టీం విజయం సాధించింది. సుమారుగా యాభై టీమ్స్ తో నిర్వహించబడ్డ పోటీలలో చివరి రోజు శుక్రవారం రెండు టీమ్స్ ఫైనల్ కి వెళ్లగా సీఎస్ కె చిట్టి పాలెం పెడన డీటీ పాలెం సోల్జర్స్ టీమ్స్ పోటీ పడగా అతి తక్కువ స్కోర్స్ తో దక్షిణ తెలుగుపాలెం సోల్జర్స్ టీమ్ పై సీ ఎస్ కె చిట్టి పాలెం టీమ్ విజయం సాధించింది ఈ విజేతలకు మొదటి ప్రైజ్ 20 వేల నగదు రూపేణా పెడన దక్షిణ తెలుగు పాలెం కావున్సిలర్ సిరివెళ్ల జేయష్ అందించారు. అన్నీ టీమ్స్ వారికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేసారు. రానున్న రోజుల్లో యువత అందరు కుడా క్రిడ పోటీలలో విజయం సాధించి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ టోర్నమెంట్ లో పరసా కామేశ్వరరావు సాయి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188